quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.
వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 214 | శనివారం, ఏప్రిల్ 27 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## రాజీనామా లేఖ రెడీగా పెట్టుకో
# హరీష్ రావు

- ఆగస్ట్ 15తో సిద్దిపేటకు పట్టిన శని విరగడ
- హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం
- మోసం చేయాలనుకుంటే..
అమరవీరుల స్థూపం యాదికొస్తది
- హరీష్ డ్రామాలపై మండిపడ్డ సిఎం రేవంత్ రెడ్డి
- సోషల్ మీడియా ప్రతినిధుల భేటీలో సిఎం రేవంత్




**హైదరాబాద్,ఏప్రిల్26క్విక్ టుడే:** మోసం చేయాలనుకునే ప్రతీసారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు... అరికాళ్లలోకి జారినట్టుందంటూ వ్యాఖ్యలు చేశారు. హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. నీ రాజీనామా రెడీగా పెట్టుకో అంటూ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. పార్టీ నాయకులు, ప్రజలకు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హరీశ్‌రావు మోసానికి ముసుగు అమరవీరుల స్తూపం. మోసం చేయాలనుకున్న ప్రతిసారీ ఆయనకు స్తూపం గుర్తొస్తుంది. హరీశ్ సవాల్‌ను స్వీకరించా.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని చెప్పా. ఆ తేదీ తర్వాత సిద్దిపేటకు ఆయన శని వదిలిపోతుందన్నారు. రుణమాఫీ చేయలేకపోతే మాకు అధికారమెందుకు? దానికి రూ.30-40వేల కోట్లు అవుతుంది. కాళేశ్వరంలో మీరు దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే అది ఎక్కువా? హైదరాబాద్ చుట్టూ ఆక్రమించుకున్న వేలాది ఎకరాల కంటే ఎక్కువా?' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 సీట్లలో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉండాలన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా భాజపా, భారాసపై ఆయన ఆగ్రహం వ్యక్తం

మిగతా 2లో...

## దమ్ముంటే సీఎం నా సవాల్ ను
# స్వీకరించాలి

- రైతుల కోసం రాజీనామాకు తాను సిద్ధం
- సీఎంకు విలువకాకపోతే పీఏ తో నైన రాజీనామా లేఖ పంపాలి
- తన్నీరు హరీశ్ రావు




**హైదరాబాద్,ఏప్రిల్26క్విక్ టుడే:** ప్రజలకిచ్చిన హామీలు నిజ మైతే గన్‌పార్క్ వద్దకు ముఖ్య మంత్రి రావాలని, దమ్మ్ముంటే నా సవాల్ ని స్వీకరించాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశా రు. శుక్రవారం హైదరాబాద్ అసెంబ్లీ ఎదురుగా గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. ముందుగా అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియా తో ఆయన మాట్లాడారు. బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాండ్లకు కాలం చెల్లిందని సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణా లు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరగడమే తనకు ముఖ్యమన్నారు ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలోని 13 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను

మిగతా 2లో...

## తెలంగాణలో మండుటెండలు

- వచ్చే ఐదురోజులు వడగాలులు
- గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదు
- పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ
- వాతావరణశాఖ అధికారుల హెచ్చరిక



**హైదరాబాద్,ఏప్రిల్ 26క్విక్ టుడే:** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రత లు గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. ఈవచ్చే అయిదు రోజులు తెలంగాణలో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్‌లో వాతావరణం కేంద్రం పేర్కొంది. తెలంగాణలోఎండల తీవ్రత పెరగడంతో పాటు, రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ

మిగతా 2లో...

## రెండోదశ పోలింగ్ పూర్తి



- ఎండల తీవ్రతతో ఉదయమే ఓటేసిన ఓటర్లు
- త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్
- మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం నమోదు
- ఎండల తీవ్రతకు కేరళలో నలుగురు మృతి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 26 క్విక్ టుడే:** దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రెండోవిడత పోలింగ్ పూర్తయ్యింది. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారం మేరకు త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్ నమోదు కాగా, మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం పోలింగ్ నమోదైంది.

మిగతా 2లో...

## ప్రధాని మోడీలో
# ఓటమి భయం

### కర్నాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్



**బిజాపూర్,ఏప్రిల్ 26క్విక్ టుడే:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలకాలంలో ఎన్నికల ప్రసంగా ల్లో నెర్వస్‌గా కనిపిస్తున్నారని, కొద్ది రోజుల తర్వాత బహుశా స్టేజిపైనే ఆయన కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 24 గంటలూ ప్రజల దృష్టిని మళ్లించేం దుకుకే ఆయన ప్రయత్నిస్తుం టారని విసుర్లు విసిరారు. కర్ణాట కలోని బిజాపూర్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో...

## వందశాతం వివిప్యాట్ల లెక్కింపు కుదరదు

### సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 26 క్విక్ టుడే:** వ్యవస్థలో మార్పు తీసుకొచ్చిన వాటిని గుడ్డిగా వ్యతిరేకించవద్దని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. వీవీప్యాట్లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీప్యాట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టేసింది. ఈవీఎం ద్వారా పోలయిన ఓట్లను వీవీ ప్యాట్‌లతో సరిపోల్చాలన్న పిటిషనర్ల వాదనతో కోర్టు ఏకీభవించలేదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. చిన్న మార్పులతో న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలు ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించారు. పేపర్ బ్యాలట్ రూపంలో ఎన్నికలను

మిగతా 2లో...

## ప్రజాస్వామ్యానికి
# ఎంతో శుభదినం

### సుప్రీం తీర్పుపై ప్రధాని మోదీ వెల్లడి

**పాట్నా,ఏప్రిల్ 26క్విక్ టుడే:** ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసిపుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించారు. బీహార్ లోని అరారియాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, బీహార్‌లో గత పాలకుల హయాంలో బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కోటా కిందకు బీహార్ ముస్లింలను తీసుకురావాలనే యోచనలో ఉందని కూడా ప్రధాని ఆరోపించారు.రాజ్యాంగాన్ని కానీ, ప్రజాస్వామ్యాన్ని కానీ కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ లెక్కచేయలేదు. దశాబ్దాలుగా ప్రజలను ఓటు హక్కు వినియోగించుకోనీయలేదు. బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేది. ప్రజలను ఓటు వేయడానికి బయటకు కూడా రానిచ్చే వారు కాదు. ఇప్పుడు అలా కాదు. పేదలు, నిజాయితీ ఓటర్ల బలం ఈవీఎంలు. ఆ కారణంగానే ఈవీఎంలను వదిలించుకోవాలని కాంగ్రెస్,

మిగతా 2లో...



## కేసీఆర్ నియమించిన బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

### మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్26క్విక్ టుడే:** రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల వేళ అధికార ప్రతిపక్ష నాయకులు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ నియమించిన బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హిందు సంస్కారం తెలియని వ్యక్తి కిషన్ రెడ్డి అన్నారు. ఇక్కడి వాళ్ళను చేసుకున్నాక.. సోనియాగాంధీ



మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## వందశాతం వివిప్యాట్ల

నిర్వహించాలన్న పిటిషన్‌ను కూడా సుప్రీం తోసిపుచ్చింది. ఈవీఎంలతో వీవీప్యాట్ స్లిప్‌లు పోల్చిచూడాల్సిన అవసరం లేదు. స్లిప్‌లను తీసుకుని ఓటరు బాక్స్‌లో వేయాల్సిన అవసరం లేదు. ఈవీఎం సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి.. వాటి పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నాం. సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత యూనిట్‌ను సీల్ చేయాలి. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత కనీసం 45 రోజుల పాటు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరచాలి. అభ్యర్థులకు అనుమానం వస్తే... ఫలితాల ప్రకటన తర్వాత ఇంజినీర్ల బృందం ఈవీఎం మెమరీని తనిఖీ చేస్తుంది.

## ప్రజాస్వామ్యానికి

ఆర్జేడీ ప్రయత్నాలు చేశాయి. అయితే, ఇవాళ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. పాత పద్ధతిలో బ్యాలెట్ పత్రాల ఓటింగ్‌ను వెనక్కి తెచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది' అని ప్రధాని అన్నారు.ఆ।లెతి: వీవీప్యాట్లపై పిటిషన్లను కొట్టేసిన సుప్రీం కోర్టు.. వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించవద్దని హితవుకర్ణాటక తరహాలోనే ఓబీసీ రిజర్వేషన్ పరిధిలోకి ముస్లింలను తీసుకురావాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ప్రధాని ఆరోపించారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను కొల్లకొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ విషయాన్ని తాను ఎంతో బాధ్యతాయుతంగా చెబుతున్నానని వివరణ ఇచ్చారు. మతఆధారిత రిజర్వేషన్లు ఉండరాదని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ చాలా స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మత ఆధారిత రిజర్వేషన్ల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు.

## కేసీఆర్ నియమించిన

ఇక్కడి మనిషి అయ్యిందన్నారు. దేశ సంస్కారం తెలియని వ్యక్తి కేంద్ర మంత్రి అవ్వడం అవమానకరమని దుయ్యబట్టారు. మొదటి దశ ఎన్నికల తర్వాత ప్రధాని హోదాలో ఉన్న ఆయన గౌరవం లేకుండా మట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు గుడిలో ఉండే దేవుణ్ణి రోడ్డు మీదకు తెచ్చారన్నారు. కిషన్ రెడ్డిని హనుమాన్ చాలీసా చూడకుండా చదవమని చెప్పారు.

## ప్రధాని మోడీలో

ప్రధాన మంత్రి గత పదేళ్లలో పేద ప్రజల సొమ్ములను ఊడలాక్కున్నారని, దేశంలోని 70కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు. దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## దమ్ముంటే సీఎం నా సవాల్ ను

గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. సీఎం కు రావడానికి మొహమాటంగా ఉంటే పీఏ తో నైనా, స్టాఫ్ తోనైన రాజీనామా లేఖను పంపించాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు. ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని మోసగించారని చెప్పారు. ప్రజలను మోసం చేసినందుకుగాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సాక్షిగా మేధావుల చేతిలో లేఖను పెడుతున్నానని చెప్పారు. సోనియాగాంధీ మాట అంటూ రేవంత్ ప్రజలను మోసగించారన్నారు. రైతుల కోసం రాజీనామా చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానని, రేవంత్ రెడ్డి తను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. రేవంత్ హామీలు నెరవేరుస్తే వారు తన రాజీనామా పత్రాన్ని స్పీకర్ కు అందిస్తారని చెప్పారు. రేవంత్ రాజీనామా పత్రాన్ని ఇవ్వకపోతే దేవుళ్ళ పేర్ల మీద మళ్లీ ప్రజలను, రైతులను మోసగించినట్లు భావించాల్సి వస్తుందన్నారు.

## రాజీనామా లేఖ రెడీగా పెట్టుకో

చేశారు. సోషల్ మీడియా కార్యకర్తల రెక్కల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వమిదని.. దాన్ని వారే కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ సెమీఫైనల్స్ మాత్రమే. ఇప్పుడు ఫైనల్స్ ఆడుతున్నాం. సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు లాంటి కేసీఆర్‌ను ఓడించాం. ఇప్పుడు పాకిస్థాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి. భాజపా నేతలు అమిత్‌షా, జేపీ నడ్డా సహా ముఖ్యనేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు. ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఇలాంటి అంశాలను సమయస్ఫూర్తితో తిప్పికొట్టాలి. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. భాజపాది ఆర్‌ఎస్ఎస్ భావజాలం.. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు. రేవంత్ లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి భారాస నేతలు వచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారు.. అదెలా సాధ్యం?ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా? ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికలు దేశానికి అత్యంత అవసరం. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని భాజపా చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోంది.

## తెలంగాణలో మండుటెండలు

కేంద్రం హెచ్చరించింది. వచ్చే ఐదు రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడించింది.ఈ క్రమంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడుతుండడంతో ఉష్ణోగ్రతుల పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో ఆదివారం నుంచి సోమవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వనపర్తి జోగులాంబ జిల్లాల్లో.. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ అవగా.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదివారం కుమ్రంభీం, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## రెండోదశ పోలింగ్ పూర్తి

కాగా, అసోంలో 60.32 శాతం, బీహార్‌లో 44.24 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 63.32 శాతం పోలింగ్ నమోదైంది. జమ్మూకశ్మీర్‌లో 57.76 శాతం పోలింగ్ నమోదు కాగా, కర్ణాటకలో 50.93, కేరళలో 51.64 శాతం, మధ్యప్రదేశ్‌లో 46.50 శాతం, మణిపూర్‌లో 68.48 శాతం, రాజస్థాన్‌లో 50.27 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 44.13 శాతం, పశ్చిమబెంగాల్‌లో 60.60 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగనుంది. అయితే అప్పటికే క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం కల్పించారు. లోక్‌సభ ఎన్నికలకు రెండో విడత పోలింగ్ శుక్రవారం కొనసాగింది. కేరళ 20, కర్ణాటక 14, రాజస్థాన్ 13 , ఉత్తర్ ప్రదేశ్ 8,మహారాష్ట్ర 8,మధ్యప్రదేశ్ 7, అస్సాం 5, బీహార్ 5, వెస్ట్ బెంగాల్ 3, ఛత్తీస్ ఘడ్ 3, జమ్మూకశ్మీర్ 1,మణిపూర్ 1,త్రిపుర 1 లోక్ సభ స్థానాలకు ఓటింగ్ కొనసాగింది.. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. సామాన్య ప్రజలతోపాటు ప్రముఖులు కూడా పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరోవైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచే నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మండే ఎండను లెక్కచేయని ఓటర్లు క్యూలో నిల్చొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో కేరళలో పోలింగ్ ప్రారంభమైన తర్వాత నలుగురు వ్యక్తులు కుప్పకూలి ప్రాణాలు విడిచారు. మరణించిన వారిలో ముగ్గురు ఓటర్లు కాగా.. ఒకరు పోలింగ్ ఏజెంట్ ఉన్నారు. పాలక్కాడ్‌లోని ఒట్టపాలెంలో 68 ఏళ్ల ఓటరు ఓటు వేసిన తర్వాత కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. కాగా ఒట్టపాలెంలో శుక్రవారం 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది. కోజికోడ్ టౌన్ బూత్ నంబర్ 16లో ఓ పార్టీ పోలింగ్ ఏజెంట్ అనీస్ అహ్మద్ (66) కుప్పకూలడంతో ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందాడు. కోజికోడ్‌లో 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది.మలప్పురం జిల్లా తిరూర్‌లో,63 ఏళ్ల మదర్సా ఉపాధ్యాయుడు ఓటు వేసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచాడు. శుక్రవారం తిరుర్‌లో 34 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. అదేవిధంగా అలప్పుజా జిల్లా అంబలప్పుజాలో 76 ఏళ్ల వృద్ధుడు ఓటేసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత మరణించాడు. అంబలప్పుజలో శుక్రవారం 33 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.మరోవైపు రెండో విడత ముమ్మరంగా సాగుతోంది. 13 రాష్ట్రాలలో 88 లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో మధ్యాహ్నం 1గంటల వరకు సుమారు 35 శాతం పోలింగ్ నమోదైంది.

## చెన్నూరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కి భారీ షాక్

**బీజేపీలో చేరిన చెన్నూరు మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్**





**చెన్నూర్, ఏప్రిల్ 26. క్విక్ టుడే న్యూస్:** చెన్నూరు పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య గారు కౌన్సిలర్లు జాడి సురేఖ తిరుపతి గారు గర్రెపల్లి శాంతా వెంకట నరసయ్య గారు కమ్మల శ్రీనివాస్ గార్లు బీజేపీ లో చేరిన కౌన్సిలర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఆర్ఎస్ నాయకులు వెంకటనర్సయ్య, జాడి తిరుపతి, జైపూర్ మండలం నర్వా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ తో పాటు పలువురు బీజేపీ లో చేరారు. హైదరాబాదులోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ వెంకటేశ్వర్ గౌడ్ చెన్నూర్ అసెంబ్లీ ఇంచార్జి దుర్గం అశోక్ మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ అభివృద్ధి చేసి చూపింది

**- దాన్ని కొనసాగించడంలో కాంగ్రెస్ విఫలం**

**- బిజెపివి మాటలే తప్ప చేతల్లో శూన్యం**

**- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు**

**వనపర్తి,ఏప్రిల్26:** రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోన్న వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతామని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు కాలయాపన చేస్తోందిన అన్నారు. పంటలు ఎండిపోతున్నా..మంచినీళ్లు దక్కక గొంతులు ఎండుతున్న పట్టింపు లేదన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ఆది నుంచి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ పునర్నిర్మాణాన్ని తాము గురుతర బాధ్యతగా భావిస్తున్నామని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. ఆది నుంచి తెలంగాణకు అడ్డుపడి, కించపరిచే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నా అదే రీతిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణతో పోల్చితే ఏ రాష్ట్రం కూడా మన దరిదాపున లేదన్నారు. బిఆర్ఎస్ వట్టిమాటలు, గాలి మాటలు చెప్పే పార్టీ కాదన్నారు. దేశ ప్రధానిగా ఉన్న మోదీ.. ఆయన సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఎక్కడా అభివృద్ధి కనిపించటం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనపడని వాళ్ళు ఇవాళ్ల అధికారం చేపట్టి, విమర్వలు చేస్తూ.. తిరుగుతున్నారని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సభలు పెట్టి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపోతే దమ్ముంటే కేంద్రంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బిజెపి నేతలు లెక్కలు చెప్పాలన్నారు. గుజరాత్ ఏర్పడి 63 ఏళ్లయినా కరెంట్ కష్టాలున్నాయన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణలో 24 గంటల విద్యుత్ అందించామని, అయితే దానిని కొనసాగించలేక కాంగ్రెస్ చతికిల పడిందని అన్నారు. కెసిఆర్ హయాంలో సంక్షేమం మీద అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతు న్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని స్పష్టం చేశారు. ఆకర్షణీయ నినాదాలు ఇవ్వడంలో బీజేపీ ఫస్ట్ ఉంటుందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఐటీ, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణనే ముందుందన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నారు.














# ఎన్నికల వేళ రిజర్వేషన్ల రచ్చ !

బిజెపి 400 సీట్లు లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. మళ్లీ తమదే అధికారమని చెబుతోంది. ఖచ్చితంగా 400 సీట్లతో మోడీ మూడోసారి అధికారం చేపడతారని అమిత్ షా మొదలు అంతా గట్టిగా చెబుతున్నారు. ఇంతగట్టిగా ఎలా చెబుతారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. ఇవిఎంల ట్యాంపరింగ్ జరక్కుంటే మోడీ అధికారంలోకి రావడం కల్ల అని కాంగ్రెస్ నేత ప్రియాంకా వాద్రా అన్నారు. ఇవిఎంల ట్యాంపరింగ్‌లపై వారికి నమ్మకం ఉంది కనుకనే 400 గురించి గట్టిగా మాట్లాడుతున్నారని ప్రియాంక పలు సందర్భాల్లో ఎదురుదాడికి దిగారు. ఈ క్రమంలో 400 సీట్లతో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పోతాయని కాంగ్రెస్ ఆరోపణలకు దిగింది. ఇప్పుడీ అంశం బాగా చర్చ జరుగుతోంది. బిజెపి అధికారంలోకి వస్తే నిజంగానే రిజర్వేషన్లు పోతాయా అన్నది దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఢిల్లీ నుంచి గల్లీ దాకా.. రిజర్వేషన్ల రద్దుపై విపరీతమైన చర్చకు కాంగ్రెస్ కారణమయ్యింది. దీనికి విరుగుడుగా బిజెపి కూడా ఎదురుదాడికి దిగింది. రిజర్వేషన్లకు రిజర్వేషన్లతోనే సమాధానం చెప్పాలని చూస్తోంది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో సైతంఈ అంశం.. ఇప్పుడు రాజకీయ రచ్చకు కారణమవుతోంది. బీసీలకు తగ్గించి.. మైనార్టీలకు రిజర్వేషన్లు పెంచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ ఇటీవల ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్ మొదలు.. తాజాగా అమిత్ షా వరకు బీజేపీ అగ్రనేతలు చేసిన వ్యాఖ్యలు దుమారానికి కారణమవుతున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలను ప్రయోగశాలగా చేసుకుందన్న బీజేపీనేతల వ్యాఖ్యలు మరింత అగ్గిరాజేసింది. వరుసగా బీజేపీ కీలకనేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం.. ఏపీలో ఎన్డీఏ కూటమికి ఇబ్బందికరంగా మారినట్టు తెలుస్తోంది. తాజాగా, ఏపీ ఎన్నికల ప్రచారసభలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ముస్లింల బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దీంతో, తాము ఆల్‌టైమ్ సెక్యులర్ అని చెప్పుకొంటున్న వైసీపీ.. ఈ అంశంలో కూటమిని టార్గెట్‌చేస్తోంది.ఈ అంశంలో.. మోదీ టార్గెట్‌గా విమర్శలు ఎక్కుపెడుతోన్న కాంగ్రెస్.. బీజేపీ వస్తే రిజర్వేషన్లు పోతాయని చెబుతోంది. మోదీది పదేండ్ల మోసం వందేళ్ల విధ్వంసం అంటూ.. బీజేపీ నయవంచన పేరిట హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ చార్జిషీట్ విడుదల చేసింది. రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ ఆరోపించారు. అదే బీజేపీ విధానమనీ..దానికోసమే 400 సీట్లు కావాలని అంటోందనీ ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి ఈ ఎన్నికలు రెఫరెండమని రేవంత్ రెడ్డి అన్నారు. పరిస్థితి చూస్తుంటే మైనార్టీ రిజర్వేషన్ల అంశం.. ఎన్నికల ఎజెండాగా మారుతున్నట్టు స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా,రద్దు కావాలా అనే దానికి..ఈ ఎన్నికలు రెఫరెండం..అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు ప్రచారం లో దూసుకుపోతున్నాయి. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి హెచ్చరిక చేశారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ ఈ రిజర్వేషన్ల అంశం చిచ్చు రేపేలా ఉంది. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. జన్‌ధన్ ఖాతాల్లో నల్లధనం పడలేదని, కొందరు కార్పోరేట్లకు తలొగ్గి మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ రాహుల్ మొదలుకుని అంతా గట్టిగానే ఎదురుదాడి చేస్తున్నారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు..హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ విమర్శలకు పదును పెట్టారు. ఇంతకాలం ఏకపక్షంగా అంతా మోడీదే హవా అనుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ఎదురుదాడి బాగా పనిచేస్తోంది. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొంటున్నారు. గత పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2



కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇదే సమయంలో సంకల్ప్ పత్ర' పేరిట ప్రధాని మోడీ విడుదల చేసిన బిజెపి 2024- ఎన్నికల మేనిఫెస్టో మరో మోసపు పత్రం అని విమర్శలకు పదును చెప్పింది. రెండు తడవలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొడతామంటున్న పార్టీ అబద్ధపు ప్రచారంతో, వాగాడంబరంతో ఎన్నికల ప్రణాళిక రచించి ప్రజలను నమ్మమనడం బిజెపికే చెల్లిందన్న విమర్శలు ఏపందుకున్నాయి. ఈ పదేళ్లలో చేయలేనిది వచ్చే ఐదేళ్లలో చేస్తామంటే ఎలా నమ్ముతామని కాంగ్రెస్ కూటమి గట్టిగానే వాదిస్తోంది. మొత్తంగా ఎన్నికల సమరంలో రిజర్వేషన్ల చిచ్చు ఎవరి కొంప ముంచుతుందన్నది ఫలితాల తరవాత తేలనుంది.

# మేనిఫెస్టోలకు విలువేది

## - చెప్పిందొకటి..చేసేదొకటి - హామీ పత్రాలను పట్టించుకోని పాలకులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్26:** ఎన్నికల ముందు హామీల పత్రం విడుదల చేయడం..అంటే మేనిఫెస్టో ద్వారా ఆకర్షించడం..తరవాత దానిని పట్టించుకోక పోవడం చూస్తున్నాం. నిజంగానే మేనిఫెస్టో అమలు చేస్తే ప్రజల కష్టాలు తీరాలి. అలా కేంద్ర, రాష్ట్రాల్లో ఎక్కడా ఇలా జరగడం లేదు. ఏ పార్టీ కూడా తాము ప్రకటించిన హామీలను అమలు చేయడం లేదు. కొత్తగా అధికారంలోకి రావడం కోసం హామీలివ్వడం తరవాత మరచిపోవడం సర్వసాధారణంగా మారింది. ఇకపోతే దశాబ్దకాలం పాలించిన బిజెపి కూడా కొత్తగా హామీలివ్వడం గమనార్హం. ఎందుకంటే పాత హామీలనే పట్టించుకోలేదు. మేనిఫెస్టో విడుదల చేసే ముందు గత హామీల అమలుపై సమీక్ష ఉండటం అవసరం. ఏం చెప్పాం ఏం చేశాం అని ప్రజలకు స్పష్టం చేయాలి. చేయలేనివి ఎందుకు చేయలేకపోయామో ఎదురైన అటంకాలేమిటో వివరించడం పార్టీల బాధ్యత. కానీ బిజెపి ఆ కనీస ధర్మాన్ని కూడా పాటించలేదు. చెప్పటమే తప్ప చేసిందేమిటో వెల్లడించడానికి సిద్ధపడ లేదని బిజెపి ఇటీవల విడుదల చేసిన తాజా మేనిఫెస్టోను చూస్తే తెలుస్తుంది. మోడీ ప్రభుత్వ పచ్చి మోసాన్ని తెలపడానికి రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) హామీ ఒక్కటి సరిపోతుంది. తాము అధికారంలోకొస్తే స్వామినాథన్ సిఫారసుల మేరకు రైతులు పంట పండించడానికి చేసే మొత్తం వ్యయానికి యాభై శాతం కలిపి ధర నిర్ణయిస్తామన్నారు. పదేళ్లల్లో ఆ హామీ అమలుకు నోచుకోలేదు. అమలు చేయలేమంటూ సుప్రీం కోర్టుకు లిఖితపూర్వక అఫిడవిట్ ఇచ్చింది బిజెపి సర్కార్. రైతుల ఆదాయాలు పేదలు, రైతులు, యువత, మహిళలు.. అనే నాలుగు స్తంభాలపై తయారైందన్నారు మోడీ. దేశంలో చిన్న, సన్నకారు, కౌలు రైతులు అత్యధికంగా ఉండగా, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల గుప్పెట్లోకి నెట్టడానికి మోడీ సర్కారు తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదిపాటు జరిగిన రైతు ఉద్యమాన్ని అణచివేసిన తీరు దేశం కళ్లారా చూసింది. చేసేది లేక మోడీ సర్కారు చట్టాలనూ ఉపసం హరించుకుంది. ఆ సందర్భంగా జరిగిన చర్చల్లోనే ఎంఎస్‌పికి చట్ట బద్ధత అంశాన్ని సర్కారు అంగీకరించి కూడా ఎగనామం పెట్టింది. ఈ పదేళ్లల్లో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. సాగు రంగం సంక్షోభంలోకి నెట్టబడ్డాక, వ్యవసాయ దేశమైన భారత్‌లో పేదరికం ఎలా తగ్గుతుందన్నది చ ఎప్పడం లేదు. ఉపాధి హామీకి నిధులు తగ్గించి, సాగులో భారీ యంత్రాలు, డ్రోన్ల వంటి వాటిని ప్రవేశపెట్టాక, కార్పొరేట్, కంపెనీ సేద్యాన్ని విస్తరింపజేశాక మోడీ పలికే రైతు అనే స్తంభానికి అర్థమే లేదు. పదేళ్లనాడు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలన్న బిజెపి హామీ నెరవేరలేదు. ఆ అంశం ప్రస్తావన సైతం తాజా మేనిఫెస్టోలో కనిపించలేదు. స్టార్టప్‌లు, ఈజ్‌ఆఫ్ డూయింబ్ బిజినెస్, మేక్ ఇన్ ఇండియా, గ్లోబల్ మ్యానిఫ్యాక్చర్ హబ్, డిజిటల్ ఇండియా, ఇత్యాది డైలాగులు మాత్రం వల్లె వేశారు. మోడీ జమానాలో పేదల బతుకుల సంగతి చెప్పనవసరం లేదు. అధిక ధరలు వారి ఉసురు తీస్తున్నాయి. నారీశక్తి గుర్తించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. ముద్ర, డ్వాక్రా రుణాల వంటివి నామ్‌కేవాస్తే. మహిళలను లక్షాధికార్లు చేస్తామనడం దగా. పదేళ్లల్లో ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. అంబానీ, అదానీ వంటి వారు బాగా లాభం పొందారు. ప్రపంచ కుబేరుల జాబితాలోకి ఇటువంటి వారు ఏటికేడు పెరుతున్నారు. ప్రజలేమో చితికిపోతున్నారు. ప్రైవేట్ చేతుల్లో బుల్లెట్ రైళ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఇతర మౌలిక ప్రాజెక్టులు నయాఉదారవాద విధానాల్లో భాగం. వాటినే బిజెపి తన మేనిఫెస్టోలో పుణికిపుచ్చుకుంది. ఉచిత రేషన్, ఉయుష్మాన్ భారత్, మూడు కోట్ల ఇళ్లు, పెట్రోల్ ఛార్జీల తగ్గింపు వంటివి పైపూతలుగానే చూడాలి.. బిజెపి వల్లిస్తున్న 'వికసిత్ భారత్' నినాదం, నాడు వాజ్‌పేయి హయాంలో ఎత్తుకున్న 'ఇండియా వెలిగిపోతోంది'కి ఏమాత్రం తీసిపోదు. పదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు చెప్పిందేమిటి. చేసిందేమిటి అన్న వివేచన చేసి ఉండాల్సిందే. కానీ అలా జరగలేదు.

# సమగ్ర పంటలబీమా ఎక్కడ!

## రైతులను సకాలంలో ఆదుకోవడంలో విఫలం

**న్యూఢిల్లీ,ఏప్రిల్26:** ఎన్నికల వేళ రైతులపై అందరూ జాలి చూపిస్తున్నవారే. వారికి రుణమాఫీ చేస్తామని కొందరు, గతంలో మేం చేసిన కార్యక్రమాలు అమలు కావడం లేదని మరికొందరు, మద్దతు ధరలు చెల్లిస్తామని ఇంకొందరు ఇలా సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. 75 ఏళ్ల ఎన్నికల భారతంలో ప్రతి ఎన్నికల్లోనూ ఇది సర్వసాధారణంగా మారింది. విపత్తు సాయం కింద కొంత నిధిని కేంద్ర,రాష్ట్రాలు కలపి పటిష్ట యంత్రాంగాన్ని, నిధిని ఏర్పాటు చేస్తే బాగుండేది. ఎక్కడ ఎప్పుడు ఎలాంటి విపత్తు కలిగినా ఆదుకునేలా ప్రత్యేక యంత్రాంగం ఉండాలి. ప్రత్యేక నిధులు ఉండాలి. ఈ నిధులను తక్షణం రైతులకు అందించేలా చూడాలి. అలాగే సమగ్ర పంటల బీమా అన్నది దేశానికంతటికీ ఒకేలా ఉండేలా చొరవ తీసుకోవాలి. బీమా కంపెనీలు తక్షణం నష్టం అంచనావేసి పంట నష్టాన్ని అందించాల చూడాలి. రైతుల సంక్షేమం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న పాలకులు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి. కార్యాచరణ సిద్ధం చేయాలి. దేశంలో ఉన్న ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించి సమగ్ర పంటలబీమా పథకం రచించాలి. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వాలతో ప్రమేయం లేకుండా సాయం అందేలా చ ఊడాలి. అప్పుడే రైతులకు భరోసా దక్కగలదు. ఇటీవల పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షంతో అన్నదాతల నెత్తిన పిడుగుపడింది. పెట్టిన పెట్టుబ డులు వర్షార్పణం అయ్యాయి. పంటలు వస్తే అప్పులు తీర్చి..మళ్లీ కొత్త పంటలు వేద్దామన్న ఆలోచనతో సాగుతున్న తరుణంలో గాలివాన దొంగదెబ్బతీసింది. కొన్నిచోట్ల అకాల వర్షాలు రైతులను కోలుకోకుండా చేశాయి. మరికొన్ని చోట్ల కరువు వెక్కిరించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. చేతికొచ్చిన పంటలు నాశనం అయ్యాయని ఆందోళన లకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట.. చేతికొచ్చే సమయంలో నేలపాలవుతుండంపై అన్నదాతలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సమయంలోనే ప్రభుత్వం పెద్ద మనసు చేసుకోవాలి. ఉదారంగా సాయం ప్రకటించాలి. నష్టాల



అంచనాలతో కాలక్షేపం చేయకుండా... కాలయాపన జరక్కుండా అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపాలి. జిల్లాల వారీగా పంటనష్టాలను తక్షణం లెక్కలు వేయాలి. గ్రామాల వారీగా పంట నష్టాలను గుర్తించాలి. రైతులకు భరోసా ఇవ్వాలి. అధైర్య పడకుండా చూడాలి. సమీక్షలతో కాకుండా చేయూతతో వారిని అక్కున చేర్చుకోవాలి. కానీ ఎన్నికల కాలం కావడంతో వారి దిక్కు చూసిన వారు తక్కువే. ఏ రైతును కదిలించినా కన్నీళ్ళే వస్తున్నాయి.. కళ్ల ముందే ధాన్యం మాయమైతే ఏమీ చేయలేని నిస్సహాయుడిగా నిలిచిపోయాడు. నోటికాడికి వచ్చిన పంట... చేతికి రాకపోవడంతో లబోదిబోమంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్న, వరి, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వివిధ జిల్లాల్లో కురిసిన అకాల వర్షం అన్నదాతను ఆగం జేసింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకుందామనే ఆశతో ఎదురు చూసిన అన్నదాతను కోలుకోలేని దెబ్బతీశాయి. కేంద్రం కూడా ఉదారంగా సాయం అందించాలి.

అవసరమైతే నష్టపోయిన రైతుల జాబితా తెప్పించుకుని నేరుగా వారికి పంటనష్ట పరిహారం చెల్లించాలి. ఇందుకోసం ఎంత ఖర్చయినా వెనకడకుండా..అవసరమైతే రైతులకు ఉన్న బ్యాంక్ రుణాలను కూడా మాఫీ చేయాలి. దీనిపై రాష్ట్రాలు, కేంద్రం కలసి తక్షణం ఆదుకునే ప్రయత్నాలు చేయాలి.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి

## ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్, క్విక్ టుడే న్యూస్ :** మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం లిరామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీ లిలో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి గారి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ,మరియు ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో రాగిడి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం





**బోడుప్పల్, క్విక్ టుడే న్యూస్ :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బంగారు మైసమ్మ అమ్మవారిని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం 28 డివిజన్ సుభాష్ నగర్ కాలనీలోని ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చి రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవి గౌడ్, 28 డివిజన్ కార్పొరేటర్ చీరాల నరసింహ, డివిజన్ కార్పొరేటర్ లతా రామచంద్ర రెడ్డి, మందా సంజీవరెడ్డి అధ్యక్షులు, లక్ష్మీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ అమర్ లింగారెడ్డి, విశాల కృష్ణ బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ సెక్రెటరీ, వేణుగోపాల్ రెడ్డి, నారాయణరావు, లింగరాజు, చెన్నారెడ్డి, సత్యం రెడ్డి చక్రపాణి గౌడ్, కృపాసాగర్, బొమ్మ విశ్వనాథ్, ప్రభాకర్ రెడ్డి, మరియు వివిధ కాలనీల అధ్యక్షులు,కార్యదర్శులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేడు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ :** "భారత రాష్ట్ర సమితి" పార్టీ 23 సంవత్సరాలు పూర్తి చేసుకుని... మైలురాయి చేరి శనివారం ఆవిర్భావ దినోత్సవ సంబురాలు జరుకుంటున్న సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తో పాటు 26డివిజన్లలో కార్పొరేటర్లు, అధ్యక్షకార్యదర్శుల ఆధ్వర్యంలో ఉదయం 8గంటలకు జెండా ఆవిష్కర కార్యక్రమం జరుగనుంది. అనంతరం మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్ తెలిపారు. ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్లు, తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# శాంతికి విఘాతం కలిగిస్తున్న బిజెపి

## అభివృద్ధిని ఊరూరా చాటాలన్న వేముల

**నిజామాబాద్,ఏప్రిల్26:** దేశంలో మతం, కులం పేరిట కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారంటూ బిజెపిపై ఎమ్మెల్యే వేమల ప్రశాంత రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల పాలనలో బిజెపి దేశానికి రాష్ట్రానికి చేసిందేమీ లేదని అన్నారు. పసుపుబోర్డుతో మోసం చేసిన అర్వింద్ మళ్లీ కొత్తగా ఏం చెబుతారని అన్నారు. అతన్‌ఇన నమ్మి మోసపోయిన రైతులు ముందుగా గుర్తించాలన్నారు. కెసిఆర్ చేసిన తెలంగాణ అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. బిజెపితో అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొందరు మతం మీద, కొందరు కులంపేరు మీద చిల్లరమల్లర రాజకీయాలు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశం అన్ని మతాలను, అన్నీ కులాలను సమాంతరంగా ఆదరించే గొప్ప సంస్కృతి మనదన్నారు. దేశంలో ఎన్నో పెద్ద రాష్ట్రాలున్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, గుజరాత్‌లు ఎప్పటి నుంచో రాష్ట్రాలుగా ఉన్నాయ్. వాటన్నింటిని అధిగమించి రాష్ట్ర తలసరి ఆదాయంలో మనం దాటిపోయాం అన్నారు. సంపద సృష్టిస్తూ పేదలకు పంచుతూ వచ్చిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. అయితే ఇవ్వాళ సాగు, తాగునీటికి కాంగ్రెస్ అపసోపాలు పడుతోందన్నారు. కట్టిన కాళేశ్వరాన్ని కూడా ఉపయోగించుకోలేక పోతున్నదని అన్నారు. గతంలో ఎటువంటి కరెంటు గోసలుండెనో తెలుసు. ఈ రోజు బ్రహ్మాండంగా 24 గంటలు కరెంటు అన్నిరంగాలకు ఇచ్చుకుంటున్నా మంటే అది కెసిఆర్ ఘనత అని అన్నారు.

# ఎండల తీవ్రతతో అప్రమత్తం కావాలి

## - ఇళ్లవద్దనే పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలి - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్

**విజయవాడ,ఏప్రిల్26:** వచ్చేనెల మే 1వ తేదీన ఇళ్ల వద్దనే సామాజిక పెన్షన్ల పంపిణీకి చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువై వడగాల్పులు వీస్తున్నాయని అందుచేత ఇళ్ల వద్దనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఏప్రిల్ నెలలో సచివాలయాల వద్ద పెన్షన్ పంపిణీ వల్ల వృద్ధులు నానా ఇబ్బందులు ఎదుర్కొని, మరణాలు సంభవించటం విచారకరమన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విధుల్లో ఉన్న సచివాలయ, రెవిన్యూ సిబ్బందిలతో మే 1న ఇళ్ల వద్దే పెన్షన్లు పంపిణీ చేయించాలన్నారు. సిబ్బంది, నగదు కొరత అనే సాకులు చెప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటినుంచే తగు చర్యలు చేపట్టాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. కాగా ఎన్డీఏతోనే వైసీపీ కాపురమంటూ మనసులో మర్మాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బయటపెట్టారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. 1200 రోజులుగా విశాఖ ఉక్కు ఉద్యమం జరుగుతున్నా పట్టించుకోని జగన్‌కు ఇవాళ ఉక్కు కార్మికుల ఓట్లు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు నష్టాల్లో ఉందన్న విషయం తెలియదనటం సీఎం పదవికే అవమానమన్నారు. జగన్, చంద్రబాబు. బీజేపీ తానులో ముక్కలేనని.. వైసీపీ, టీడీపీ లలో ఎవరిని గెలిపించినా బీజేపీ కుంపటి ప్రజల నెత్తిన పెట్టడం ఖాయమని రామకృష్ణ వ్యాఖ్యానించారు..విశాఖ స్టీల్‌ప్లాంటు కార్మిక సంఘాల నాయకులకు సీఎం జగన్ పెద్ద ఝలక్ ఇచ్చారు. స్టీల్‌ప్లాంట్ సమస్యలు పరిష్కరించాలని నేతలు కోరగా, ఆయన విచిత్రమైన సమాధానం ఇచ్చారు. 'ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 230-240 కంటే ఎక్కువ సీట్లు రాకూడదని ప్రార్థన చేయండి. అప్పుడు వైసీపీ మద్దతుతో బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది' అని జగన్ సెలవిచ్చారు. తద్వారా కేంద్రంలో ఎన్డీయేకే తన మద్దతు ఉంటుందనే విషయాన్ని సూటిగా చెప్పేశారు. గత ఎన్నికల సమయంలో 25 ఎంపీ సీట్లు తనకు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదాను సాధిస్తానని చెప్పిన జగన్, ఆ తర్వాత మాత్రం.. 'దేవుడి దయ మనకు లేదు.

కేంద్రంలో బీజేపీకి మన అవసరం లేకుండా పోయింది' అని చేతులెత్తేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా అదే పాట పాడటం గమనార్హం. తమ సమస్యలు పరిష్కరించాలని వచ్చిన 'ఉక్కు' కార్మికులతో.. 'స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా?' అని చిత్రంగా ప్రశ్నించారు. వాస్తవానికి గత రెండ్రోజులుగా విశాఖ పర్యటనలో ఉన్న ఆయన, స్టీల్‌ఎ÷-లాంటు సమస్యపై గానీ, అదానీ గంగవరం పోర్టులో కార్మికుల సమ్మెపై గానీ ఎక్కడా మాట్లాడలేదు. ఎన్నికల సమయం కావడం, స్టీల్‌ఎ÷-లాంటు ఉద్యోగులు, కార్మికులు ఓట్లు కలిపి 50 వేలకుపైగా ఉండడం, ఇప్పుడు వారి సహకారం అవసరం కావడంతో వైసీపీ నాయకులు.....సీఎంతో భేటీకి ఉక్కు సంఘాల నాయకులకు అపాయింట్‌మెంట్ ఇప్పించారు. అన్ని కార్మిక సంఘాలకు చెందిన 20 మంది నాయకులు మంగళవారం ఉదయం ఎండాడలో బస వద్ద జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎం పరిష్కరించదగిన సమస్యలనే వారు ప్రస్తావించారు. విజయనగరం జిల్లా గర్భాంలో మాంగనీస్ గనులను, పక్కనే సారిపల్లిలో ఇసుక గనుల లీజు కాలం ముగిసిపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని రెన్యువల్ చేయడం లేదు. వాటిని త్వరగా రెన్యువల్ చేయాలని నాయకులు కోరగా, వాటిని రెన్యువల్ చేయలేమని పరోక్షంగా స్పష్టంచేశారు. బొగ్గు కొరత వల్ల తాము ప్రతి నెల 80 కోట్ల నుంచి రూ.90 కోట్ల విద్యుత్ వినియోగిస్తున్నామని,

అందుకు ఏ నెలకా నెల చెల్లించాలని ఈపీడీసీఎల్ నోటీసులు ఇస్తూ ఒత్తిడి పెడుతోందని, వాటిని వాయిదాలో చెల్లించడానికి అనుమతించాలని ఉక్కు నాయకులు కోరారు. దానికీ సీఎం నిరాకరించారు. 'డిస్కమ్‌లకు రూ.లక్ష కోట్ల అప్పులు ఉన్నాయి. మీరు కాకపోతే బిల్లులు సకాలంలో ఇంకెవరు కడతారు?' అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నాయని, ఈ నెల 50 శాతం జీతాలే ఇచ్చారని, సంస్థ నష్టాల్లో ఉందని నాయకులు వివరించగా....జగన్ స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా? అంటూ రెండు మూడుసార్లు రెట్టించి అడిగారు. దాంతో నాయకులు అవాక్కయ్యారు. 2020-21 ఆర్థిక సంవత్సరం తరువాత వరుసగా నష్టాలు వస్తున్నాయనీ, ఇప్పటికి రూ.6 వేల కోట్ల నష్టాల్లో ఉంటే..ఆ విషయమే తెలియదన్నట్టుగా జగన్ మాట్లాడడం వారు జీర్ణించుకోలేకపోయారు.

# మౌళిక సమస్యలను పరిస్కరిస్తా

## - అభివృద్ధికి అడుగులు పడేలా చేస్తా - ఐదేళ్ల పాలనలో చేసింది శూన్యం - విజయవాడ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి





**విజయవాడ,ఏప్రిల్26:** విజయవాడ గరంలోని ఇరుకు రోడ్లు, డ్రైనేజీ, సమస్యలు పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన బాధ్యతను తీసుకుని చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా హామీ ఇచ్చారు.డ్రైనేజీ, కరెంటు సిస్టం లు ఇక్కడ అధ్వాన్నంగా ఉన్నాయి. పేదలు మరింత పేదలుగానే మారిపోతున్నారు. సంపదను సృష్టించి, ఆదాయం పెంచే మార్గాలు వీరికి పాలకులు చూపలేదు. ప్రభుత్వాలు సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి అవకాశాలు చూపాలి. ఈ ఐదేళ్లల్లో ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. సంక్షేమం పేరుతో ఆదాయ మార్గాలను కూడా దెబ్బ తీసిందన్నారు. వన్ టౌన్ 55వ డివిజన్‌లో కూటమి పార్టీల బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజనాను కలిసి మహిళలు తమ సమస్యలను ఏకరుపెట్టారు. ముస్లింకు రిజర్వేషన్ విషయంలో జరుగుతున్న ప్రచారంపై కూడా క్లారిటీ ఇచ్చారు. ముస్లింలు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కొన్ని పార్టీలు ఓటమి భయంతో ముస్లింలను బీజేపీకి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారన్న సుజనా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. 55వ డివిజన్ కంసాలి పేట ప్రాంతాల్లో నేడు పర్యటించాను. ప్రజలందరూ నాకు బ్రహ్మ రథం పడుతున్నారు. ఇక్కడ ఎక్కువ మంది పేదలుగానే మిగిలిపోయారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వ నాశనం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించి ఇంటికి పంపాలి. ఇప్పటికే ఇరవై యేళ్లు రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లారు. ఎన్డీఏ కూటమి వల్లే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. వైసీపీ ప్రభుత్వం వల్ల అవకాశాలు కోసం పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లిపోయారని తెలిపారు.ముస్లింలు కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. వారికి మోడీ హయాంలో భద్రత పెరిగిందన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శం గా నిలపెడతామన్నారు. ఈ నియోజక వర్గంలో పేదలు ఎక్కువమంది ఉన్నారని.. వారి ఆర్థిక ప్రయోజనాలు పెంచి, జీవన ప్రమాణాలు పెంచుతామని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ముస్లింలకు అండగా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు. గత పాలకుల్లా తాను మాటలు చెప్పే వ్యక్తిని కానన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఎంత చేస్తామో ముందు ముందు చూస్తారన్నారు. కమలం, సైకిల్ గుర్తులకే ఓటు వేయాలని... ఫలితాలు చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పని చేసిన తన అనుభవం ఈ నియోజకవర్గ ప్రజల కోసం ఉపయోగిస్తానన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కూడా ఈ నియోజకవర్గానికి తీసుకు వస్తానన్నారు. త్వరలోనే ఆయన వస్తారని... ఈ నియోజకవర్గానికి మహర్దశ పడుతుందని చెప్పుకొచ్చారు.కులాలు, మతాలు కాదు మానవత్వంతో పని చేయడమే తనకు తెలుసన్నారు. ప్రత్యర్ధి పార్టీల తనపై నిందలు వేయడం సహజమన్నారు. చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తి ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. దిగజారి మాట్లాడే వ్యక్తుల గురించి స్పందించనని సుజనా చౌదరి పేర్కొన్నారు.

# కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అబద్దాలు

## - కేంద్రమంత్రిగా ఏదిపడితే అది మాట్లాడితే ఎలా - రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ డిమాండ్

**విశాఖపట్నం,ఏప్రిల్26:** మంత్రి పదవుల్లో ఉన్నవాళ్లు చాలా జాగ్రత్తగా మాట్లాడాలని, మాట్లాడే ప్రతీ మాటకు నిబద్దత ఉండాలని ఏపీ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఏపీ పరిస్థితులపై కేంద్ర మంత్రి పియూష్ గోయాల్ చేసిన వ్యాఖ్యలను శుక్రవారం మీడియా ముఖంగా మంత్రి బొత్స ఖండించారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలు సరికాదని, పియూష్ గోయల్ ఏది పడితే అది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. విద్యాశాఖపై వస్తున్న కథనాలు నిరూపించాలి. నిజం లేదు గనుకే తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు అని బొత్స కౌంటర్ ఇచ్చారు. కొన్ని పత్రికలు దురుద్దేశంతో తప్పుడు కథనాలు రాసి ప్రజలను నమ్మించాలని చూస్తున్నాయి. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరుగుతాయి. రాష్ట్రంలో ఏ ఒక్క అధ్యాపకుడు అయినా విద్యాశాఖ మంత్రిగా ఉన్న నాపై వేలు ఎత్తి చూపించగలరా?. అసలు విద్యాశాఖలో అవినీతి జరిగిందని చెప్పగలరా అని నిలదీశారు. పియుష్ గోయల్ గురివింద గింజలా మాట్లాడుతున్నారు. 2014లో ఏపీలో ఓ దద్దమ్మ ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు కూటమిలో వీరంతా ఉన్నారు. అప్పుడు రైల్వే మంత్రిగా ఉండి పియుష్ గోయల్ ఎందుకు రైల్వే జోన్ ఇవ్వలేదు?. రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అడ్డంకులు అన్నీ తొలగించి రైల్వే జోన్ కోసం భూములు అప్పగించాం అని మంత్రి బొత్స గుర్తుచేశారు. 2014-19 మధ్య కేంద్రంలో ఉంది సింగిల్ ఇంజిన్ ప్రభుత్వమా?.. మధ్యలో ఒక ఇంజిన్ పని చేసిందా? మరో ఇంజిన్ రిపేర్ అయ్యిందా? అని మంత్రి బొత్స ఎద్దేశా చేశారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఎలక్టోరల్ బాండ్స్ లో అతి పెద్ద అవినీతి జరిగింది బీజేపీ హయాంలోనే. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైఎస్సార్‌సీపీ పని చేస్తుంది.

మేలు జరిగే ప్రతీ అంశానికి మద్దతు ఇస్తాం. ఏది చేసినా రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికగా జరిగే కేటాయింపు. దళితుల రిజర్వేషన్లు తగ్గించాలని చూస్తే బీజేపీ మట్టి కొట్టుకుపోతుందన్నారు. కేంద్రంలో మాపై ఆధారపడే పార్టీ రావాలని కోరుకుంటున్నాం. అలా వస్తే రాష్ట్రానికి రావాల్సిన ఇంకా కొన్ని ప్రయోజనాలు కోసం మాట్లాడవచ్చు. అది మా స్వార్థం. ప్రస్తుతం మనం అడిగితే పనులు అయ్యే పరిస్థితి కేంద్రంలో లేదు. కేంద్రం అన్నీ రాజకీయ కోణంలో ఆలోచిస్తుంది. అందుకే మనపై ఆధారపడే ప్రభుత్వం రావాలన్నారు. షర్మిల మొన్నటి దాకా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెల్లి. కానీ, నిన్నటి నుంచి ప్రత్యర్ధి పార్టీ వ్యక్తి. వారి పార్టీ విధానాలు వారివి. అది వాళ్ల ఇష్టం.చావుకి పుట్టుకకి సంబంధాలు ఉంటాయి. కానీ మిగతా వాటికి ఎందుకు ఉంటాయి?. మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్ నన్ను తండ్రితో పోల్చినప్పుడు వైఎస్సార్ గుర్తొచ్చారు. సీఎం జగన్ నా పేరు పిలవగానే.. జనం కూడా బాగా స్పందించారు. అందుకే భావోద్వేగానికి గురయ్యానని అన్నారు.

# హరీష్ రావు డ్రామాలు కట్టిపెట్టు

## - ఇదో కొత్త అగ్గిపెట్టె డ్రామా తప్ప మరోటి కాదు - రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు

## - రుణమాఫీ చేసి తీరుతాం..నీ రాజీనామాను తీసుకుంటాం - హరీష్‌రావు సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్26:** పదేళ్లుగా ఆడిన నాటకాలు రక్తి కట్టాయని, ఇప్పుడు మరో కొత్త నాటకానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెరతీసారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. రాజీనామా ఎలా చేయాలో కూడా తెలియకుండా డ్రామాలు ఆడారాని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ.. హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో చిన్న ఎమ్మెల్యే అని, ఆయన స్వేచ్ఛగా అమరవీరుల స్థూపం దగ్గరికి వచ్చారంటే ప్రజాస్వామ్య తెలంగాణ వచ్చినట్లు అర్థమని అన్నారు. హరీష్ రాజీనామా స్పీకర్ ఫార్మాట్ లో లేదని.. అగ్గిపెట్టె నాటకం లాగా ఆయన ఇంకో నాటకానికి తెర లేపారని విమర్శించారు.ఆగస్టు 15వ తేదీలోపు రైతుల రుణమాఫీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఓ గుమాస్తా అని, మాట్లాడాల్సింది ఆయన కాదని, కేసీఆర్ మాట్లాడాలని అన్నారు. హరీష్ రావు వాఖ్యలకు విలువ లేదని.. మేము రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్‌ను రద్దు చేస్తారా? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు.

హరీష్ రావు అమరవీరుల స్తూపం వద్దకు రావడంతో అపవిత్రం అయిందన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుందని.. చెప్పిందే చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని హరీష్ రావు అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. ఈ క్రమంలో రాజీనామా లేఖ ఎలా ఉంటుందో హరీశ్ కు తెలియదా అని మంత్రి ప్రశ్నించారు. హరీశ్ మాటలు జనం నమ్మడం లేదని బీఆర్ఎస్ హయాంలోనే హరీశ్ మాటలు చెల్లలేదని విమర్శించారు.

# రేవంత్‌కు పాలన చేతగావడం లేదు

## - అవగాహన లేకపోవడంతో నష్టం
## - ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి మల్లారెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్26:** సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులకు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకావడం లేదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రోరైల్‌లో ప్రయాణించి వినూత్న ప్రచారం చేశారు. ఎల్‌బీనగర్ నుంచి కూకట్‌పల్లి వరకు మెట్రోరైల్‌లో ప్రయాణించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. గడిచిన నాలుగు నెలల కాలంలోనే చెరువులు, పొలాలు ఎండిపోయాయని, మహిళలకు పింఛన్లు రావడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో సునామి వచ్చినట్లు పరిస్థితులు మారిపోయాయని ఎద్దేవా చేశారు. పింఛన్లు, రైతుబంధు, రుణమాఫీ విషయంలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాటతప్పిందన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే సత్తా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలకు రేవంత్‌రెడ్డిపై నమ్మకం పోయిందని అన్నారు. స్థానికుడనైన తనకు ఓటువేసి గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, మల్లేశం, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత, కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# నేరగాళ్లతో దోస్తానా..పార్టీల్లో చిందులు

## మంగళహాట్ డిఐపై కమిషనర్ వేటు

**హైదరాబాద్,ఏప్రిల్26:** నేరగాళ్లతో దోస్తీ చేసి, వారికి అండగా నిలవడమే కాకుండా, బర్త్‌డే పార్టీలో వారితో కలిసి చిందులేసిన మంగళ్‌హట్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డిపై వేటు పడింది. నేరస్థులతో కలిసి బర్త్‌డే పార్టీలో పాల్గొన్న వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సస్పెండ్ చేశారు. గత ఏడాది కాలంగా మంగళ్‌హాట్ పోలీస్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న మహేందర్ రెడ్డిపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అతడు గ్యాంబ్లింగ్ హౌస్ నిర్వాహకులతో చెట్టాపట్టాలు, గంజాయి విక్రేతలు, సట్టా నిర్వాహకులు, రౌడీషీటర్లు, బెల్ట్ షాపుల నిర్వాహకులతో దోస్తీ పెట్టుకున్నాడు. మహేందర్‌రెడ్డి గంజాయి విక్రేతలతో స్నేహంగా ఉంటూ వారికి రక్షణగా ఉన్నాడన్న ఆరోపణలు కూడా వచ్చాయి. వీటికి బలం చేకూరేలా సదరు డీఐ మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు, పేకాట స్థావరంలో జరుపున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఉన్నతాధికారులు అంతర్గత విచారణ జరిపిన అనంతరం డీఐ మహేందర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు.

# పద్మారావు గౌడ్ ప్రజల మనిషి

## సేవలను కొనియాడుతూ కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్,ఏప్రిల్26:** ప్రజాసేవే పరమావధిగా భావించే పద్మారావు గౌడ్.. మాస్ లీడర్ అనే పదానికి నిర్వచనమని, సికింద్రాబాద్ ప్రజల ఇంటి మనిషని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పజ్జన్న నాలుగు దశాబ్దాలుగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. 2001 నుంచి ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెంట నడుస్తూ హైదరాబాద్ మహానగరంలో గులాబీ జెండాని రెపరెపలాడిస్తున్నారని చెప్పారు. కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా.. పద్మారావు గౌడ్ సికింద్రాబాద్ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించారని వెల్లడించారు. ఇప్పుడు సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని చెప్పారు. పార్లమెంటులో పద్మారావు గౌడ్ గళం.. సికింద్రాబాద్‌కు బలమంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

# సోమిరెడ్డివి నీతిమాలిన మాటలు

## - బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారు
## - మండిపడ్డ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి

**నెల్లూరు,ఏప్రిల్26:** టిడిపి నేత సోమిరెడ్డి నీతిమాలిన మాట్లాడుతున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. ఎక్కడ మద్యం దొరికినా సోమిరెడ్డి తనపై బురద చల్లుతున్నాడని ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సోమిరెడ్డి ఓటమి ఖాయమైందని.. అందుకే మాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.సోమిరెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఎలక్షన్ కమిషనర్ చేర్చిన ఎఫ్ఐఆర్‌లో మా పేరు ఉందని నిరూపించగలరా..?. గవర్నర్ పాలనలో కేసులు బుక్ అయ్యిందా.. లేక టీడీపీ వచ్చిన తర్వాత కేసు బుక్ అయ్యిందా..? చెప్పే దమ్ము నీకు ఉందా?. మద్యం దొరికిన రైస్‌మిల్ ఓనర్‌కి, నాకు సంబంధం ఉందని నిరూపిస్తావా..? అంటూ మంత్రి కాకాణి సవాల్ విసిరారు. ఓటమిని ముందుగానే అంగీకరించిన సోమిరెడ్డి నోటికొచ్చినట్లు అబద్దాలు చెబుతున్నాడు. పొదలకూరులో జరిగిన చంద్రబాబు సభకు 5 వేల మంది వచ్చారని నిరూపిస్తే నా నామినేషన్ విత్ డ్రా చేసుకుంటా.. సోమిరెడ్డి బతుకు అంతా అవినీతిమయం.. ఓటర్లకి డబ్బులు పంచుతున్న సోమిరెడ్డిని డీస్ క్వాలి÷ చెయ్యమని సీఈసీకి ఫిర్యాదు చేశాను. సోమిరెడ్డి సంస్కారంగా బతకడం నేర్చుకోవాలి..ఎక్కడో మద్యం దొరికితే దాన్ని కూడా నాకు ఆపాదిస్తారా..?. మా ఎలక్షన్ కూడా సోమిరెడ్డే చేస్తున్నాడు.. నేను ఏం మాట్లాడాలో కూడా ఆయనే చెబుతున్నాడని అంటూ మంత్రి కాకాణి ఎద్దేవా చేశారు.

# ఇంతకు బిఆర్ఎస్ రద్దు చేస్తారా

## హరీష్ సావాల్‌పై బల్మూరి ఎదురు ప్రశ్న

**హైదరాబాద్,ఏప్రిల్26:** తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల మరణాలకు కారణమైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కొత్త డ్రామాలతో వస్తున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గతంలో అనేక డ్రామాలకు ఆద్యుడు హరీష్ రావని అన్నారు. అలాంటి హరీష్ రావు అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి మలినం చేశారని విమర్శించారు. హరీష్ రావు అమరుల స్తూపాన్ని అపవిత్రం చేశారని పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఆగస్టు 15 లోగా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని అన్నారు. రుణమాఫీ అమలు చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా అని సవాలు విసిరితే... హరీష్‌రావు తన రాజీనామా తో కొత్త డ్రామాకు తెర తీశారని మండిపడ్డారు. రూ. 2లక్షల రుణమాఫీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు బల్మూరి వెంకట్. ఆగస్టు 15 లోపు ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేరుస్తామని చెప్పారు. తాను బాధ్యత తీసుకొని హరీష్ రావు రాజీనామాను ఆమోదించేలా చూస్తానన్నారు బల్మూరి వెంకట్.

# చక్రధర్ కు అండగా ఉంటా



- ఆయనపై బీఆర్ఎస్ పెట్టిన కేసులన్ని కొట్టేసేలా చర్యలు తీసుకుంటా
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు
- 1100 బైకు లతో చక్రధర్ భారీ ర్యాలీ
- బీజేఆర్ చౌరస్తా వద్ద మంత్రి కొండా సురేఖ, మైనంపల్లి హన్మంతరావు,నీలం మధు లకు ఘన స్వాగతం






**సిద్దిపేట, ఏప్రిల్ 26**

బీఆర్ఎస్ కుట్రలను అధిగమించి పోరాడుతున్న చక్రధర్ గౌడ్ కు తాను అండగా ఉంటానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హామీనిచ్చారు. సిద్దిపేట కాంగ్రెస్ సమావేశానికి విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు లకు కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ 1,100 బైకులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారం లో ఉన్నపుడు వారు చేసిన తప్పులను ప్రశ్నించినందుకు చక్రధర్ పై అనేక అక్రమ కేసులు పెట్టారని, ఆయనపై పెట్టిన ప్రతి కేసు ను కొట్టేసేలా తాను చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. రాబోయే కాలంలో చక్రధర్ కు మంచి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం మెదక్ ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న నీలం మధు గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ కంచుకోట అని భావిస్తున్న గడ్డ మీద ఈ సారి తృతీయ స్థానం రావడం ఖాయమన్నారు.

## ఫామాయిల్ తోటల పెంపకానికి
# రైతుల్ని ప్రోత్సహించాలి



- ఈ యేడు ఏడు వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా పని చేయాలి
- మండలాల వారీగా వాట్సాప్ గ్రూపు లు ఏర్పాటు చేయాలి
- శరవేగంగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు
- ఆయిల్ ఫామ్ సాగు తో లాభాలు తప్పా నష్టాలుండవు
- రాష్ట్ర హార్టికల్చర్, సెరికల్చర్ కమిషనర్ అశోక్ రెడ్డి
- నర్మెట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ, రంగనాయక సాగర్ వద్ద ఆయిల్ ఫామ్ నర్సరీ పరిశీలన
- కలెక్టరేట్ లో ఉద్యానవన, వ్యవసాయ, ఆయిల్ ఫెడ్, మైక్రో ఇరిగేషన్ అధికారులతో సమావేశం

**సిద్దిపేట, ఏప్రిల్ 26**



ఫామాయిల్ తోటల పెంపకానికి రైతుల్ని ప్రోత్సహించాలని, జిల్లాలో ఈ సంవత్సరం నిర్దేశించిన ఏడు వేల ఎకరాల లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర హార్టికల్చర్, సెరికల్చర్ కమిషనర్ అశోక్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర హార్టికల్చర్, సెరికల్చర్ కమిషనర్ %డ% ఆయిల్ ఫెడ్ ఎండి అశోక్ రెడ్డి నంగునూరు మండలం నర్మెట్ట లో పర్యటించి ఆల్ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రంగనాయక సాగర్ వద్ద ఆయిల్ ఆయిల్ ఫెడ్ వారి ఆయిల్ ఫామ్ నర్సరీని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఉద్యానవన, వ్యవసాయ, ఆయిల్ ఫెడ్ మరియు మైక్రో ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో పామాయిల్ తోటల పెంపకం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పామాయిల్ తోటల పెంపకానికి చాలా అవకాశాలు ఉన్నాయని, పామాయిల్ తోట్ల విస్తీర్ణంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల తర్వాత 11,140 ఎకరాలతో మూడో స్థానంలో సిద్దిపేట జిల్లా ఉందన్నారు. అలాగే నర్మెట లో రూ. 300 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ కూడా నిర్మాణం జరుగుతున్నందన్నారు. పామాయిల్ తోటల పెంపకానికి ఉద్యానవన, వ్యవసాయ, మార్క్ ఫెడ్, మైక్రో ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతుందని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇప్పటికే రూ. 30 నుండి 40 కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తు చేశారు. పామాయిల్ పంటలకు అంతర్జాతీయంగా విపరీతమైన డిమాండ్ ఉన్నందున రైతుకు అత్యధిక లాభం జరుగుతుంది కానీ ఎట్టి పరిస్థితిలో నష్టం జరగదన్నారు. ఆయిల్ ఫామ్ రైతులతో మండలాల వారీగా వాట్సాప్ గ్రూప్ లను క్రియేట్ చేసి అందులో పంటల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేయాలని ఆదేశించారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను, పామాయిల్ తోటలను ఉన్నతాధికారులు తరచుగా సందర్శించి పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉద్యానవన, హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆయిల్ పెడ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- వచ్చే నెల 1, 2 తేదీల్లో అధికారులకు శిక్షణ కార్యక్రమాలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనుచౌదరి
- మెదక్ కలెక్టర్ కార్యాలయంలో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ

**మెదక్, సిద్దిపేట, ఏప్రిల్ 26**





లోక్ సభ ఎన్నికలు 2024 పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.మను చౌదరి పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి పర్యవేక్షణలో మెదక్ పార్లమెంట్ (ఆర్వో) మెదక్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, సిద్దిపేట జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆధ్వర్యంలో మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ లోక్ సభ ఎన్నికలు 2024 పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ శాసనసభ నియోజ కవర్గాల పరిధిలో పోలింగ్ సిబ్బంది రెండో విడత రాండమైజేషన్ లో 1215 మంది ప్రిసైడింగ్ అధికారులు,1215 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 2430 మంది ఇతర పోలింగ్ అధికారులను కేటాయించినట్లు తెలిపారు. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు ఇతర పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి ఆయా శాఖల ద్వారా సమాచారం అందించి, ఆయా నియోజకవర్గం లోని ఏఆర్వోల ఆధ్వర్యంలో మే నెల 1, 2 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం ఆనంద్, పాల్గొన్నారు.

# వేసవి జాగ్రత్తలు పాటించాలి

- గత ఐదేళ్లుగా వృద్ధులు, అనాథలకు వడదెబ్బ నివారణ మందులు పంపిణీ చేస్తున్న
- ప్రముఖ సీనియర్ హెూమియోపతి వైద్యుడు వల్లకోటి దేవేందర్
- కొండపాక ఆనంద నిలయంలో వృద్ధులకు ఉచిత వడదెబ్బ నివారణ మాత్రల పంపిణీ



**కొండపాక, ఏప్రిల్ 26** ప్రస్తుతం రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని, ప్రతీ ఒక్కరూ వేసవి జాగ్రత్తలు పాటించాలని ప్రముఖ సీనియర్ హెూమియోపతి వైద్యుడు వల్లకోటి దేవేందర్ అన్నారు. శుక్రవారం కొండపాక లోని ఆనంద నిలయంలో వృద్ధులకు ఉచితంగా వడ దెబ్బ నివారణ కొరకు ముందస్తు హెూమియోపతి మందుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి పలు వృద్ధ, అనాధ పిల్లల ఆశ్రమల్లో ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఎండ తీవ్రత బాగా వున్నప్పుడు అవసరం ఉంటే తప్ప బయటకు రావద్దన్నారు. నీటిని, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంఛార్జి అరుణ ప్రతాప్ రెడ్డి, గట్టు అమర్నాథ్, వడ్డేపల్లి సుధాకర్, పెరాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో రఘునందన్ రావురావు గెలుపు ఖాయం

- ఇంటింటా ప్రచారం చేయాలి - ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సతీష్



**దుబ్బాక, ఏప్రిల్26,**

దుబ్బాక పట్టణంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని ఓబీసీ మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం ఓబిసి నాయకులతో కలిసి ఈ సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేయాలని ఓబిసి జిల్లా అధ్యక్షుడు బొమ్మ గాని సతీష్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకోజి ప్రవీణ్ కుమార్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా మెదక్ పార్లమెంట లో బిజెపి జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవుని ఉపేందర్, సుదర్శన్ చారి, తుమ్మల గణేష్, మాసాయిపేట మండల అధ్యక్షులు రమేష్ మరియు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి మిట్టపల్లి శ్రీనివాస్

- బీసీ, రవాణా శాఖ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక
- సొంత గూటికి రావడం ఆనందంగా ఉంది : శ్రీనివాస్

**సిద్దిపేట, ఏప్రిల్ 26**



ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సిద్దరబోయిన శ్రీనివాస్ శుక్రవారం కాంగ్రెస్ లో చేరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి లు ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా ఎన్ఎస్ యూ ఐ లో రాష్ట్ర కమిటీలో బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్, ఆ తర్వాత తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ లో చేరారు. మిట్టపల్లి గ్రామ సర్పంచ్ గా, పీఏసీఎస్ చైర్మన్ గా, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ లో ఉంటూ ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సొంత గూటికి రావడం ఆనందంగా ఉందని అన్నారు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# మజ్జిగ చలివేంద్రం ప్రారంభం




**కొండపాక ,ఏప్రిల్ 26** మానవసేవే మాధవసేవ అని కొండపాక మండల పరిధిలోని దుద్దెడ శ్రీకృష్ణ యాదవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ తాజా సిద్దిపేట జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మహదేవ్ గౌడ్, శ్రీ గోపికృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల రాజు, మాజీ ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, ఎంపీటీసీ గురజాడ బాలాజీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ యూత్ సభ్యులకు ఇలాంటి ఆలోచన రావడం చాలా గొప్ప విషయమన్నారు. ఎండకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చినందుకు అభినందించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో యాదవ యూత్ సభ్యులు జక్కుల బాలు, గుర్రాల కనకయ్య, నూనె శేఖర్, దోమల బాలకిషన్, జక్కుల అనిల్, కోడెల హరీష్, జక్కుల రాజు, జక్కుల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నూరుద్దీన్, బూరుగుల రాజు, గాజులపాటి కార్తీక్, ఆరేపల్లి శ్రీనివాస్, తిరుపతి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటు రాకుండా ఉండాలంటే..!



పెరుగుతున్న చలితో అనేక ఆరోగ్య సంబంధిత సమస్యల ప్రమాదం కూడా పెరుగుతుంది. ఈ సీజన్‌లో మన రోగనిరోధక శక్తి తరచుగా చాలా బలహీనంగా మారుతుంది. దీని కారణంగా మనం సులభంగా అంటువ్యాధులు, కాలానుగుణ వ్యాధుల బారిన పడతాము. ఇది మాత్రమే కాదు.. ఈ కాలంలో అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం కూడా గణనీయంగా పెరుగుతుంది. చలికాలంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. అయితే ఈ కాలంలో హృద్రోగులు తమను తాము ప్రత్యేకంగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ సీజన్‌లో గుండెపోటు ముప్పు పెరుగుతుంది. కఠినమైన చలికాలంలో మన జీవనశైలి తరచుగా చాలా మారుతుంది. చలికాలంలో బద్ధకం కారణంగా ప్రజలు తరచుగా శారీరక శ్రమను తగ్గించుకుంటారు. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు లేదా మీ చుట్టుపక్కల ఎవరైనా హార్ట్ పేషెంట్ అయితే మీరు ఈ సీజన్‌లో వారిని ఈ మార్గాల్లో జాగ్రత్తగా చూసుకోవచ్చు. చలికాలం వచ్చిందంటే గుండెపోటు కేసులు చాలా వేగంగా పెరుగుతాయి. అయితే చలికాలంలో గుండెపోటు కేసులు ఎందుకు పెరుగుతాయో మీరు ఆలోచిస్తున్నారా?. ఎందుకంటే శీతాకాలంలో చలి కారణంగా మీ రక్తనాళాల పని తీరు తగ్గుతుంది. దీని కారణంగా మీ రక్తపోటు పెరుగుతుంది. మరియు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మీ హృదయ స్పందన రక్తపోటును పెంచుతుంది. ఇది గుండె జబ్బులకు ప్రమాద కారకం. ఇటువంటి పరిస్థితిలో శీతాకాలంలో గుండె జబ్బుల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి మీరు ఈ క్రింది పద్ధతులను అనుసరించవచ్చు. శీతాకాలం ఆహారం పరంగా ఉత్తమ సీజన్‌గా పరిగణించబడుతుంది. ఈ సీజన్‌లో మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే మీ ఆహారంలో పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవడం చాలా ముఖ్యం. శీతాకాలంలో ఆరోగ్యకరమైన గుండె కోసం మీరు మీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, గింజలు, పౌల్ట్రీ, తృణధాన్యాలు వంటి ఆహారాలను చేర్చుకోవచ్చు. అలాగే మద్యం, ధూమపానం, అదనపు చక్కెర, సోడియం, ట్రాన్స్ ఫ్యాట్ ఉన్న ఆహారాలు కూడా ఈ కాలంలో దూరంగా ఉండాలి. చలికాలంలో దాహం తక్కువగా ఉండటం వల్ల ప్రజలు తక్కువ నీరు తాగుతారు. అయితే ఏ సీజన్‌లోనైనా ఆరోగ్యంగా ఉండాలంటే హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. హైడ్రేటెడ్‌గా ఉండటం వల్ల శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మీ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ రోజుల్లో ప్రజల జీవనశైలి, చాలా కారణాల వల్ల ఒత్తిడికి గురవుతున్నారు. పేలవమైన మానసిక ఆరోగ్యం లేదా ఒత్తిడి మన గుండెపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇటువంటి పరిస్థితిలో మీరు నిపుణుడి సహాయంతో ఒత్తిడిని తగ్గించడానికి ప్రయత్నించవచ్చు.


# తిప్పతీగని ఇలా తీసుకుంటే నష్టమా!



ఆయుర్వేదంలో చాలా అనారోగ్య సమస్యలను నయం చేయడంలో ఔషధంగా దీనిని వాడుతూ ఉంటారు. తిప్పతీగ జ్యూస్, పౌడర్ రూపంలో మనకు బయట కూడా లభిస్తూ ఉంటుంది. చాలా మంది కూడా దీనిని ఔషధంగా తీసుకుంటూ ఉన్నారు. అయితే కేవలం తిప్పతీగ జ్యూస్ ను తీసుకోవడానికి బదులుగా తిప్పతీగ ఇంకా పసుపును కలిపి తీసుకోవడం వల్ల మనం చాలా ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. తిప్ప తీగ, పసుపు రెండూ కూడా ఎన్నో ఔషధ గుణాలను ఇంకా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వీటిని కలిపి తీసుకోవడం వల్ల మనం ఖచ్చితంగా చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. తిప్ప తీగ ఇంకా పసుపు నీటిని తయారు చేసుకోవడం చాలా సులభం. ఇందుకోసం ఒక గిన్నెలో ఒక గ్లాస్ నీటిని తీసుకుని వేడి చేయాలి. ఆ నీళ్లు వేడయ్యాక ఇందులో మిరియాల పొడి, పసుపు, దాల్చిన చెక్క, అల్లం తురుము, తిప్ప తీగ పొడి ఇంకా పుదీనా ఆకులు వేసి వేడి చేయాలి. ఈ నీటిని మరో నిమిషం పాటు అలాగే మరిగించి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఇక ఇలా తయారు చేసుకున్న నీటిని వడకట్టి తీసుకోవాలి. ఈ నీటిని ఒక కప్పు మోతాదులో వారానికి 3 సార్లు తాగడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ఇలా తిప్పతీగ, పసుపు కలిపిన నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇంకా ఇన్ఫెక్షన్ లు, జబ్బులు మన దరి చేరకుండా ఉంటాయి. మనం ఈ నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్ ఫ్లామేషన్ తగ్గుతుంది. జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు ఈజీగా తగ్గుతాయి. పొట్ట ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇంకా అంతేకాకుండా ఈ నీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. షుగర్ వ్యాధి గ్రస్తులు ఈ నీటిని తాగడం వల్ల ఖచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ఇంకా అంతేకాకుండా తిప్పతీగ, పసుపు నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ సమస్యలు ఈజీగా దూరమవుతాయి. ఈ విధంగా తిప్పతీగ ఇంకా పసుపు నీటిని తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ నీటిని తాగే ముందు ఆయుర్వేద వైద్యున్ని సంప్రదించి తీసుకోవడం మంచిదని వారు సూచిస్తున్నారు.


# కళ్లను ఆరోగ్యంగా ఉంచే ఆహారాలివే..

మనం ఆరోగ్యంగా ఉండాలంటే.. హెల్దీ ఫుడ్ తినాలి. అలాగే కళ్ల ఆరోగ్యం కోసం కూడా మంచి ఆహారం తినాలి. ఇంద్రియానాం నయనం ప్రధానం అంటారు కదా. కళ్లు బాగుంటే.. జీవితం కూడా బాగుంటుంది. చూపు కోల్పోతే.. సర్వం కోల్పోయినట్లే. చిన్న చిన్న పొరపాట్ల వల్ల కళ్ల ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. ఆ తర్వాత ఎంత బాధపడినా పోయిన కంటిచూపును తిరిగి పొందలేరు. అందుకే ముందే కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉండేలా మంచి ఆహారాన్ని తీసుకోవాలి. ప్రతిరోజూ ఒకేరకమైన ఆహారాన్నే కాకుండా.. అప్పుడప్పుడూ వేరువేరు ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి. కంటి చూపును మెరుగు పరచుకోవడంలో చాలా రకాల ఆహారాలున్నాయి. అవేంటో చూద్దాం. కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచడంలో పాలకూర బాగా పనిచేస్తుంది. ఇందులో ఐరన్, విటమిన్ ఎ, లుటిన్ కూడా ఉంటుంది. పాలకూర తినడం వల్ల కంటి సమస్యలు రాకుండా ఉండటంతో పాటు.. దృష్టి కూడా మెరుగ్గా ఉంటుంది. చిలకడ దుంపలు తీసుకోవడం వల్ల కూడా కంటి చూపు బాగుంటుంది. ఈ దుంపల్లో బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కంటిచూపును మెరుగు పరచి..




వృద్ధాప్యంలో వచ్చే కంటి సమస్యల్ని తగ్గిస్తుంది. అలాగే నారింజలో విటమిన్ సి తో పాటు విటమిన్ ఏ కూడా మెండుగా ఉంటుంది. ఇది తినడం వల్ల కూడా కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఉసిరి కూడా కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఉసిరిలో ఉండే విటమిన్ ఏ కంటికి రక్షణగా నిలుస్తుంది. క్యారెట్లు కూడా కంటి ఆరోగ్యానికి మంచిది. వీటిలో లుటిన్, బీటా కెరోటిన్ లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తినడం వల్ల కంటిచూపు మెరుగై.. ఎలాంటి సమస్యలు

# మధ్యాహ్న నిద్ర ఆరోగ్యానికి మంచిదేనా?



మధ్యాహ్న భోజనం తర్వాత కొంతసేపు నిద్రపోవడం కొంతమందికి అలవాటు. ఇక నేషనల్ స్లీప్ ఫౌండేషన్ చేసిన అధ్యయనం ప్రకారం, యునైటెడ్ స్టేట్స్‌లో దాదాపు 33 శాతం మంది యువకులు మధ్యాహ్నం తర్వాత క్రమం తప్పకుండా నిద్రపోతారు. ఈ మధ్యాహ్న నిద్ర మరింత శక్తిని ఇస్తుందని కనుగొనబడింది. నేప్స్ వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం. మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల మధ్య చాలా మందిలో కూడా నిద్రవాస్త కలుగుతుంది. ఈ సమయంలో మన శరీర ఉష్ణోగ్రత కొద్దిగా తగ్గుతుంది. అందువల్ల మనకు నీరసం, చురుకుదనం కూడా తగ్గుతుంది. కాబట్టి కొంచెం నిద్రపోవడం మనకు రిఫ్రెష్గా ఉండటానికి సహాయపడుతుంది. మధ్యాహ్నం నిద్ర చురుకుదనాన్ని మెరుగుపరచడానికి ఇంకా అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రోజంతా కూడా మరింత దృష్టి కేంద్రీకరించడంలో మీకు సహాయపడుతుంది. మధ్యాహ్నం న్యాప్స్ కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో, ఆందోళనను తగ్గించడంలో బాగా సహాయపడుతుంది. దీనివల్ల మీలో ఉండే అనవసరమైన భయాందోళనలను ఈజీగా తగ్గించుకోవచ్చు. అలాగే నిద్ర మానసిక స్థితిని కూడా పెంచుతుంది. భావోద్వేగ శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. ఇతరులతో మరింత సానుకూల దృక్పథం ఇంకా పరస్పర చర్యలకు దారితీస్తుంది. రోజంతా శారీరక, మానసిక పనిలో నిమగ్నమయ్యే వారు విశ్రాంతి కోసం మధ్యాహ్నం నిద్రపోవడం చాలా మంచిది. చాలా మంది ఒత్తిడిని మరిచిపోయి నిద్రపోతారు. కాబట్టి మధ్యాహ్నం నిద్ర హైబీపీని ఈజీగా నియంత్రిస్తుంది. ఒక చిన్న నిద్రతో తగినంత విశ్రాంతి కలుగుతుంది. ఈ నిద్ర రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. ఇంకా వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు మరింత నిరోధకతను కలిగిస్తుంది. ఇంకా రక్తపోటును తగ్గిస్తుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. మొత్తం గుండె ఆరోగ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది. ఆకలి హార్మోన్లను నియంత్రించడంలో మరియు కోరికలను తగ్గించడంలో సహాయపడుతుంది.

# ఖర్జూరం తినడం ప్రయోజనమేనా..!



చలికాలంలో రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీని వలన మీరు సీజనల్ వ్యాధుల నుండి రక్షించబడతారు. రోగనిరోధక శక్తిని పెంచడానికి మీరు మీ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చలికాలంలో డ్రై ఫ్రూట్స్ తినడం మంచిది. దీన్ని తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. దాని వేడి స్వభావం కారణంగా ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. చలికాలంలో ఖర్జూరాలు చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. ఐరన్, కాల్షియం, మినరల్స్, ఫాస్పరస్, అమినో యాసిడ్స్ వంటి పోషకాలు ఇందులో లభిస్తాయి. చలికాలంలో ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. చలికాలంలో ఖర్జూరం తింటే జలుబు, దగ్గు రాకుండా ఉంటాయి. నిజానికి చలికాలంలో జలుబు, దగ్గు రావడం సర్వసాధారణం అయితే రోజూ 2-3 ఖర్జూరాలను పాలలో కలిపి తీసుకుంటే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. ఖర్జూరం తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి సులభంగా పెరుగుతుంది. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారు ఖర్జూరం తినమని వైద్యులు సూచిస్తున్నారు. ఖర్జూరాన్ని తీసుకోవడం వల్ల తక్షణ బలం లభిస్తుంది. కొంతమంది తరచుగా బలహీనత గురించి ఫిర్యాదు చేస్తారు. వారు ప్రతిరోజూ కనీసం 3-4 ఖర్జూరాలు తినాలి. ఖర్జూరం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ప్రజలు తరచుగా మలబద్ధకం గురించి ఫిర్యాదు చేస్తారు. ఇందులో తగినంత మొత్తంలో పీచు లభిస్తుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేసి జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎవరైనా బరువు పెరగకపోతే శీతాకాలంలో ప్రతిరోజూ ఖర్జూరం తినడం ప్రారంభించండి. ఇది మీ బరువు వేగంగా పెరిగేలా చేస్తుంది. మీకు ఎటువంటి సప్లిమెంట్ అవసరం లేదు.

# మధుమేహం వున్నవారు.. ఈ ఆకుకూరలు తీసుకుంటే?

మధుమేహం చాలా సాధారణ ఆరోగ్య సమస్యగా మారింది. డయాబెటిక్ పేషెంట్లు ప్రతి ఇంట్లో కనిపిస్తుంటారు. సాధారణ వైద్య పరీక్షలు, నడక వంటి తేలికపాటి వ్యాయామాలు, మందుల ద్వారా ఇవన్నీ నియంత్రణలో ఉంటాయి. కొన్ని ఆకుకూరలు తీసుకోవాలనుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్థులు ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే ఆకుకూరల గురించి తెలుసుకుందాం. మెంతి ఆకులు: మెంతికూరలో యాంటీ డయాబెటిక్ లక్షణాలున్నాయి. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. శరీరం మరింత గ్లూకోజ్‌ను గ్రహించకుండా నిరోధిస్తుంది. కొన్ని అధ్యయనాలు రోజుకు పది గ్రాముల మెంతులు లేదా మెంతి ఆకులను తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తేల్చాయి. కరివేపాకు: కరివేపాకులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకుల్లో ప్రత్యేకమైన పీచు పదార్థం ఉంటుంది. ఈ కారణంగా, కరివేపాకు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. జామ ఆకులు: మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామ ఆకులు మేలు చేస్తాయి. ఇవి టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని బాగా తగ్గిస్తాయి. ఈ ఆకుల రసాన్ని తీసుకుని తాగడం వల్ల మన శరీరంలో ఇన్సులిన్ తగిన స్థాయిలో విడుదలవుతుంది. విటమిన్ సి మరియు పొటాషియం వంటి ఖనిజాలు జీర్ణవ్యవస్థ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది గుండె జబ్బులను కూడా నివారిస్తుంది. తులసి ఆకులు: తులసి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఔషధంలా పనిచేస్తుంది. ప్రీ-డయాబెటిక్ , డయాబెటిక్ రాష్ట్రాల్లో ఉన్నవారు దీన్ని రోజూ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గినట్లు వెల్లడైంది. దీని వల్ల అధిక కొలెస్ట్రాల్, హైపర్ టెన్షన్ తగ్గుతాయని తేలింది. డయాబెటిక్ లక్షణాలు ఉన్నవారు తమ రోజువారీ ఆహారంలో భాగంగా పైన పేర్కొన్న అన్ని ఆకులను తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు.



# కావ్య పాప ఫేస్‌లో కోపం, నిరాశ..



ఐపీఎల్ 2024 సీజన్‌లో భారీ స్కోర్లతో బెంబేలెత్తిస్తోన్నసన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుత విజయం సాధించింది . విధ్వంసకర బ్యాటర్లు ఉన్న ఎస్ఆర్‌హెచ్ను ఫాఫ్ డుప్లెసిస్ బృందం బోల్తా కొట్టించింది. లక్ష్య ఛేదనలో హైదరాబాద్ జట్టు ఒక్కొక్క వికెట్ పతనం అవుతుండటంతో ఉప్పల్ మైదానం మొత్తం నిశ్శబ్దం ఆవహించింది . ముఖ్యంగా ఎస్ ఆర్ హెచ్ ఓనర్ కావ్య మారన్ ముఖంలో బాధ, కోపం, నిరాశ.. ఇలా అన్ని హావభావాలు కనిపించాయి. అదే సమయంలో చాలా రోజుల తర్వాత విరాట్ కోహ్లీ ముఖంలో నవ్వులు వెల్లివిరిశాయి. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఆర్సీబీ ముందుగాబ్యాటింగ్ ఎంచుకుంది. విరాట్ కోహ్లీ 51 పరుగులు చేశాడు. ఫాఫ్ 208 స్ట్రైక్ రేట్ తో 25 పరుగులు చేశాడు. రజత్ పాటిదార్ కేవలం 20 బంతుల్లోనే 50 పరుగులు చేసి జట్టుకు ఆసరాగా నిలిచాడు. గ్రీన్ 37 పరుగులు చేసి జట్టు భారీ స్కోరుకు బాటలు వేశాడు. అయితే ఫినిషర్ దినేశ్ కార్తీ క్ మాత్రం ఆశించిన స్థాయిలో ఆడలేదు. చివరకు నిర్ణీత 20 ఓవర్లు ముగిసే సరికి ఆర్సీబీ 206 పరుగులు చేసింది. మొదట బ్యాటింగ్ లో అదరగొట్టిన ఆర్సీబీ.. ఆ తర్వాత బౌలింగ్ లోనూ మంచి ప్రదర్శన కనబరిచారు. ఆకాశమే హద్దుగా చెలరేగిపోతోన్న ట్రావిడ్ హెడ్ ను కేవలం ఒక్క పరుగుకే అవుట్ చేశారు. మరో విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసన్ ఏడు పరుగులకు పెవిలియన్ పంపించారు. అభిషేక్ శర్మ, ఐడెన్ మర్కరమ్, నితీశ్ కుమార్ రెడ్డి.. ఇలా డ్యాషింగ్ ప్లేయరంతా తక్కువ స్కోరుకే హైదరాబాద్ సిఈఓ కావ్య మారన్ ముఖం పాలిపోయింది. ముఖ్యంగా ఎన్నో ఆశలు పెట్టుకున్న నితీష్ రెడ్డి రివర్ స్వీప్ కు వెళ్లి బౌల్డ్ అవ్వడం తో కావ్య మారన్ కోపంతో ఊగిపోయింది. ఇదే మ్యాచ్ లో చాలా రోజుల తర్వాత ఎంతో సంతోషంతో కనిపించాడు విరాట్ కోహ్లీ. ప్రస్తుతం వీరిద్దరి ఎక్స్ ప్రెషన్లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలువుతన్నాయి. కాగా ఈ సీజన్ లో హైదరాబాద్ జట్టు మూడో ఓటమిని చవిచూసింది. ఆర్సీబీ రెండో విజయం సాధించింది.

# రెట్టింపు కాబోతున్న రంజీ క్రికెటర్ల జీతాలు



దేశవాళీ క్రికెటర్ల జీవితాలు బాగుపడనున్నాయి. రాబోయే సీజన్ నుండి ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులు రెట్టింపు కాబోతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాస్ట్లీ క్రికెట్ బోర్డుగా బీసీసీఐ కొనసాగుతుంది. ఇకపోతే అంతర్జాతీయ క్రికెటర్లు, ఐపీఎల్ కాంట్రాక్టర్ పొందిన ఆటగాళ్లు కోట్లలో సంపాదిస్తుంటే మరోవైపు ఒళ్ళు హూనం చేసిన దేశవాళీ క్రికెట్ మ్యాచ్ లాడే క్రికెటర్లకు మాత్రం లక్షల రూపాయలలో మాత్రమే సరిపెట్టింది బీసీసీఐ. కాకపోతే ఇప్పుడు ఈ విషయాన్నీ పూర్తిగా సరిదిద్దాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే జరగబోయే 2024 %-% 25 దేశవాళీ సీజన్ నుంచి అందులో పాల్గొనే ఆటగాళ్ల మ్యాచ్ ఫీజుల రూపంలో 75 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు అందించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తుంది. వీటికి సంబంధించిన తుది నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది బీసీసీఐ. ఇప్పటివరకు రంజి ట్రోఫీలో ఆటగాళ్ల సీనియారిటీని బట్టి మ్యాచ్ ఫీజులను చెల్లిస్తూ వస్తుంది బిసిసిఐ. 20 కంటే తక్కువ మ్యాచులు ఆడిన ఆటగాళ్లకి రోజుకి 30 వేల రూపాయలు, 21 నుంచి 40 మ్యాచ్లు ఆడిన ఆడవాళ్లకు రోజుకు 50 వేల రూపాయలు, 40 కి పైగా రంజీ మ్యాచ్లు ఆడిన ప్లేయర్లకు ఒక్కో రోజుకి 60 వేల రూపాయలుగా బిసిసిఐ చెల్లిస్తుంది. ఇక ఆటగాళ్లు తమ కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదన్న బాధను దేశవాళి క్రికెటర్లలో లేకుండా చేసేందుకు రంజి మ్యాచులు ఫీజులు ఏకంగా 75 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు చెల్లించేలా బిసిసిఐ చర్యలు చేపట్టబోతోంది. చర్యలు కేవలం రంజి మ్యాచులు ఆడే ఆటగాళ్లకు కాకుండా దేశవాళిలో జరిగే సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే, దేవదర్, ఇరానీ ట్రోఫీ లకు సంబంధించిన మ్యాచ్ లకు ఈ కొత్త రూల్స్ ను కూడా అప్లై చేయబోతున్నారు.

# టీ20 వరల్డ్‌కప్‌లో కీలక బాధ్యతలు చేపట్టనున్న యువీ



అతి త్వరలో మొదలుకానున్న టి20 వరల్డ్ కప్ 2024 గాను టీమిండియా మాజీ ఆటగాడు, సిక్సర్ల కింగ్ యువరాజ్ సింగ్ కీలక బాధ్యతలను పోషించబోతున్నాడు. తాజాగా ఐసీసీ యువరాజ్ సింగ్ ను టీ20 వరల్డ్ కప్ కు అంబాసిడర్ గా నియమించింది. ఇందులో భాగంగా యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్, ఒలంపిక్స్ లో 8 సార్లు బంగారు పథకాలను గెలిచిన ఉసేన్ బోల్ట్ తో కలిసి యువరాజ్ సింగ్ అంబాసిడర్ గా వ్యవహరించనున్నట్లు ఐసీసీ తాజాగా పేర్కొంది. ఈ మెగా టోర్నీలో అమెరికాలో జరిగే మొత్తం మ్యాచుల ప్రమోషన్ బాధ్యతలను సిక్సర్ల కింగుకు అప్పచెప్పింది ఐసీసీ. ఇక టి20 ప్రపంచ కప్ ఐసీసీ రాయబారిగా ఎంపికైన సందర్భంగా యువరాజు స్పందించాడు. ఇందులో భాగంగా తాను ఒకే ఓవర్ లో 6 సిక్సులు కొట్టడం లాంటి ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు పొట్టి ప్రపంచ కప్పుతో తనకి ముడిపడి ఉన్నాయని.. ఇలాంటి మెగా ఈవెంట్లో మరోసారి భాగం కావడం నా అదృష్టం అంటూ పేర్కొన్నాడు. అలాగే వరల్డ్ కప్ రాయబారిగా నా బాధ్యతలు నిర్వహించడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇక ఈ బడా ఈవెంట్లో టీమిండియా - పాకిస్తాన్ మ్యాచ్ పై యువరాజ్ సింగ్ స్పందిస్తూ.. ఈ ఏడాది ప్రపంచకప్ లో జరగబోయే అతిపెద్ద మ్యాచ్ గా ఆయన అభివర్ణించాడు. ఇక టి20 వరల్డ్ కప్ జూన్ 1 నుంచి 29 వరకు మొత్తం 20 జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి పోటీ పడనున్నాయి. ఈ మెగా టోర్నమెంట్ ని కరేబియన్ దీవులు, అలాగే అమెరికా వేదికగా ఐసీసీ నిర్వహించనుంది. ఇందులో భాగంగా గ్రూప్ %ూ% లో టీమిండియా, పాకిస్తాన్, యూఎస్ఏ, కెనడా, ఐర్లాండ్ లు పోటీ పడనున్నాయి. జూన్ 9న న్యూయార్క్ వేదికగా భారత్ - పాకిస్తాన్ మ్యాచ్ జరగనుంది.

# కోహ్లీపై గవాస్కర్ విమర్శలు!



ఐపీఎల్ 2024లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతీకారం తీర్చుకుంది. సొంత మైదానం చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు నమోదు చేసిన సన్‌రైజర్స్‌ను.. దాని సొంతగడ్డ హైదరాబాద్‌లో ఆర్సీబీ గెలిచింది. 207 పరుగుల లక్ష ఛేదనలో సన్‌రైజర్స్‌ను 20 ఓవర్లలో 8 వికెట్లకు 171 పరుగులకే పరిమితం చేసింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ టాప్ స్కోరర్ (51). అయినా కూడా విరాట్ స్ట్రైక్‌రేట్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విరాట్ కోహ్లీ 43 బంతుల్లో 51 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్‌లో కోహ్లీ స్ట్రైక్ రేట్ 118 మాత్రమే. దాంతో విరాట్ ఆటతీరుపై టీమిండియా మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ విమర్శలు చేశారు. విరాట్ కొట్టిన హాఫ్ సెంచరీ ఎంతో విలువైనదే అయినా.. అతడి ఇన్నింగ్స్ చాలా నెమ్మదిగా సాగిందన్నారు. జట్టు అతడి నుంచి కోరుకుంటోంది ఇది కాదు అని మండిపడ్డారు. హైదరాబాద్, బెంగళూరు మ్యాచ్‌లో వ్యాఖ్యాతగా ఉన్న సన్నీ.. ఈ వ్యాఖ్యలు చేశాడు. 'విరాట్ కోహ్లీ కేవలం సింగిల్స్ మాత్రమే తీశాడు. దినేష్ కార్తీక్, మహిపాల్ లోమ్రోర్ ఇంకా బ్యాటింగ్ చేయాల్సి ఉంది. కాబట్టి విరాట్ కొన్ని రిస్క్ షాట్లను ప్రయత్నించాలి. రజత్ పాటిదార్‌ను చూడండి. ఓ ఓవర్‌లో అప్పటికే మూడు సిక్సర్లు బాదాడు. కావాలనుకుంటే అతను సింగిల్ తీయగలడు. కానీ అతడు అలా చేయలేదు. మరో భారీ షాట్ ఆడాడు. ఆ సమయంలో బెంగళూరుకు కావాల్సింది అదే. కోహ్లీ హాఫ్ సెంచరీ చేశాడు కానీ.. మధ్యలో లయ కోల్పోయినట్లు కనిపించింది. 31 పరుగుల నుంచి ఔట్ అయ్యే వరకూ ఒక్క బౌండరీ కొట్టలేదు. అతడి స్ట్రైక్ రేట్ 118. జట్టు విరాట్ నుంచి కోరుకుంటోంది ఇది కాదు. కోహ్లీ పెద్ద షాట్లను ప్రయత్నించాలి' అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

# మే 3 నుంచి ఫ్లిప్ కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్స్

## ఆ బ్యాంకుల కార్డులపై 10 శాతం వరకూ డిస్కౌంట్..!

ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ ఫ్లిప్ కార్ట్ తన యూజర్ల కోసం మరోమారు బిగ్ సేవింగ్ డేస్ సేల్ తేదీలు ప్రకటించింది. వచ్చేనెల మూడో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకూ ఈ సేల్ కొనసాగుతుంది. ఈ సేల్ లో స్మార్ట్ ఫోన్లు, లాప్ టాప్ లు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, హోం అప్లియెన్సెస్ పై డిస్కౌంట్లు లభిస్తాయి. ఫ్లిప్ కార్ట్ ప్లస్ మెంబర్ షిప్ యూజర్లకు ఒక రోజు ముందే.. మే రెండో తేదీ నుంచి ఫ్లిప్ కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్ డిస్కౌంట్లు లభిస్తాయి.ఎస్బీఐ కార్డు ద్వారా కొనుగోలు చేసే వారికి 10 శాతం, ఫ్లిప్ కార్ట్ యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డుతో ఐదుశాతం ఇన్ స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. ఫ్లిప్ కార్ట్ పే లేటర్ ఆప్షన్ సాయంతో రూ.లక్ష వరకూ కొనుగోలు చేయొచ్చు. దీనిపై నో-కాస్ట్ ఆఫర్ కూడా ఉంటుంది. యూపీఐ పేమెంట్స్ మీద కూడా డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. ఆఫర్లు ఇచ్చే కంపెనీల ఉత్పత్తుల వివరాలను బయట పెట్టలేదు.




# మే 31 వరకూ ఆధార్-పాన్ లింక్ చేసుకోవచ్చు


## లేదంటే టీడీఎస్ డబుల్ డిడక్షన్.. సీబీడీటీ అలర్ట్




గతంతో పోలిస్తే ఇప్పుడు ఆర్థిక లావాదేవీలకు, ఐటీఆర్ దాఖలు చేయడానికి ఆధార్ కార్డుతో పాన్ కార్డు లింక్ చేయడం తప్పనిసరి. ఇప్పటికే పలుసార్లు ఆధార్-పాన్ కార్డు అనుసంధానానికి ఆదాయం పన్ను విభాగం గడువులు విధించింది. తాజాగా, వచ్చే నెలాఖరులోగా ఆధార్-పాన్ కార్డు అనుసంధానమైతే టీడీఎస్ డిడక్షన్ కోసం పన్ను చెల్లింపుదారులపై ఏ చర్యలూ ఉండబోవని ఆదాయం పన్ను విభాగం స్పష్టం చేసింది.అయితే, ఆదాయం పన్ను విభాగం నిబంధనల ప్రకారం బయో మెట్రిక్ ఆధార్‌తో పాన్ కార్డును అనుసంధానించక పోతే సాధారణంగా వర్తించే టీడీఎస్‌కు రెండింతలు ఎక్కువ డిడక్షన్ జరుగుతుందని ఈ నెల 24న జారీ చేసిన సర్క్యులర్‌లో కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) తెలిపింది. పాన్ కార్డు ఇన్ ఆపరేటివ్ గా ఉన్న పన్ను చెల్లింపుదారులు జరిపే లావాదేవీల సమయంలో టీడీఎస్ / టీసీఎస్ కలెక్షన్ ఎగవేతకు పాల్పడుతున్నారని నోటీసులు వస్తున్నాయని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) వెల్లడించింది. ఈ మేరకు తమకు పన్ను చెల్లింపుదారుల నుంచి ఫిర్యాదులు అందాయని వివరించింది.2022 జూన్ 30 వరకు ఫ్రీగానే పాన్-ఆధార్ అనుసంధానం జరిగింది. 2022 జూలై ఒకటో తేదీ నుంచి 2023 జూన్ 30 వరకూ రూ.1000 ఆలస్య రుసుముతో ఆధార్-పాన్ కార్డు అనుసంధానానికి అనుమతించారు. తర్వాత అనుసంధానించని పాన్ కార్డులు ఇన్ ఆపరేటివ్‌గా మారాయి. ఇప్పుడు ఎవరైనా ఆధార్-పాన్ కార్డు అనుసంధానించుకోవాలంటే ముందు రూ.1000 ఫైన్ పే చేయాలి. అలా మనీ చెల్లించిన తర్వాత పాన్ కార్డ్ ఆపరేటివ్ లోకి రావడానికి 30 రోజులు పడుతుంది. ఆధార్-పాన్ కార్డు అనుసంధానించకుంటే ఐటీ రిఫండ్స్ ఉండవని, తర్వాత రీఫండ్ అయినా, ఆలస్యమైన సమయానికి వడ్డీ చెల్లించబోమని ఆదాయం పన్ను విభాగం తెలిపింది. అయితే, 2024 మార్చి 31 వరకూ జరిగిన ఆర్థిక లావాదేవీలపై సాధారణ రేటు టీడీఎస్ లేదా టీసీఎస్ వసూలు చేస్తామని సీబీడీటీ వివరించింది.

# ఇక ఏజ్‌తో సంబంధం లేకుండా హెల్త్

# ఇన్సూరెన్స్.. ఐఆర్డీఏఐ తాజా నిర్ణయం..!




హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కొనుగోలు చేయడానికి గల వయో పరిమితి నిబంధనను తొలగిస్తూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డీఏఐ) కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ నెల ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిబంధన ప్రకారం.. ఇక నుంచి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని.. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తీసుకోవచ్చు. అన్ని వయస్సుల వారికి ఇన్సూరెన్స్ సంస్థలు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ జారీ చేయొచ్చు. ఇంతకు ముందు గరిష్టంగా 65 ఏండ్ల వరకు మాత్రమే హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకునేందుకు అనుమతించే వారు.ఐఆర్డీఏఐ తీసుకున్న నిర్ణయంతో మరింత మందికి హెల్త్ కేర్ కల్పించొచ్చు. వివిధ బీమా కంపెనీలు తమ ఇన్సూరెన్స్ పాలసీలను విభజించుకోవచ్చు. అలాగే సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక పాలసీలు తేవాలని, వారి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చానెల్ ఏర్పాటు చేయాలని ఇన్సూరెన్స్ సంస్థలకు ఐఆర్డీఏఐ సూచించింది. తాజాగా ఐఆర్డీఏఐ తీసుకున్న నిర్ణయాన్ని బీమా రంగ పరిశ్రమ వర్గాలు స్వాగతించాయి.అన్ని వయస్సుల వారికి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీల జారీతోపాటు ముందస్తు వ్యాధుల వెయిటింగ్ పీరియడ్, మారటోరియం పీరియడ్‌లను ఐఆర్డీఏఐ కుదించేసింది. నాలుగేండ్ల వెయింటింగ్ పీరియడ్‌ను మూడేండ్లకు కుదించింది. దీనివల్ల హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్న పాలసీదారు వరుసగా మూడేండ్లు ప్రీమియం చెల్లిస్తే, ముందస్తు వ్యాధుల సాకుగా వారి క్లయిమ్‌లను ఇన్సూరెన్స్ సంస్థలు తిరస్కరించే వీలు ఉండదు. మారటోరియం గడువును ఎనిమిదేండ్ల నుంచి ఐదేండ్లకు తగ్గించేసింది.

# ఐటీ కంపెనీల్లో ఉద్యోగులు ఔట్..

## టాప్ సంస్థల్లో 64వేల మంది బయటకు




దేశీయ టాప్ ఐటీ రంగ సంస్థల్లో ఉద్యోగులు తగ్గుతున్నారు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, విప్రోల నుంచి 64,000 మంది ఉద్యోగులు బయటకుపోయారు. కాగా, అంతర్జాతీయ మార్కెట్‌లో ఐటీ సర్వీసులకు డిమాండ్ లేకపోవడం, కస్టమర్లు వ్యయ నియంత్రణ మంత్రం జపిస్తున్న నేపథ్యంలో ప్రధాన ఐటీ కంపెనీల్లో హెడ్‌కౌంట్ పడిపోవడం గమనార్హం. భారతీయ ఐటీ కంపెనీలకు గ్లోబల్ మార్కెటే కీలక ఆదాయ వనరుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ జనవరి-మార్చి త్రైమాసికానికిగాను విప్రో ప్రకటించిన తాజా ఆర్థిక ఫలితాల్లో ఈ ఏడాది మార్చి ఆఖరు నాటికి సంస్థ ఉద్యోగులు 2,34,054గా ఉన్నారు. ఏడాది క్రిందట 2,58,570 మంది ఉండగా, 24,516 మంది తగ్గారు.

అలాగే దేశీయ రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్‌లో 3,43,234 నుంచి 3,17,240కి పడిపోయారు. ఏడాది వ్యవధిలో 25,994 మంది దిగారు.దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టీసీఎస్‌లో ఈ మార్చి 31 నాటికి 6,01,546 మంది ఉద్యోగులున్నారు. గత ఏడాది మార్చి ఆఖరుతో పోల్చితే 13,249 మంది తగ్గిపోయారు.

# అంచనాలను తలకిందులు చేసిన రత్నం

## కథాకథనలో కానరాని సీక్వెన్స్




దర్శకుడు హరి సినిమా అనగానే యాక్షన్ ప్రియులు ఉత్సాహంగా ఎదురు చూస్తుంటారు. 'సింగం' సినిమాలతో ఆయన చూపించిన ప్రభావం అలాంటిది. విశాల్‌తో ఆయన చేసిన 'భరణి', 'పూజ' సినిమాలు కూడా మంచి విజయాల్ని సొంతం చేసుకున్నాయి. కొంత విరామం తర్వత ఈ కలయికలో రూపుదిద్దుకున్న చిత్రమే.. 'రత్నం'. ప్రేక్షకుల్లో మంచి అంచనాల్ని సృష్టించి... ప్రచార చిత్రాలతో ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమా విడుదల అయ్యింది. తమిళనాడు, ఆంధ్ర సరిహద్దుల్లో సాగే కథ ఇది. లక్ష్యం కోసం హత్యలు చేయడానికైనా వెనకాడని యువకుడు రత్నం (విశాల్). తాను మావయ్య అని పిలుచుకునే ఎమ్మెల్యే పన్నీర్‌స్వామి(సముద్రఖని) అండతో అప్పుడప్పుడూ చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటూ పనులు చక్కబెడుతుంటాడు. పోలీసులకి సగం సమస్యల్ని తగ్గిస్తుంటాడు. ఎమ్మెల్యేకి కుడి భుజంలాంటి రత్నం జీవితంలో ఎన్నో కల్లోలాలు. చిన్నప్పుడే తల్లి రంగనాయకి పోలీస్‌స్టేషన్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటుంది. అతని బాల్యం కొంతకాలం జైల్లో గడుస్తుంది. అలాంటి రత్నం జీవితంలోకి మల్లిక (ప్రియభవానీ శంకర్) వచ్చాక కొత్త పరిణామాలు చోటు చేసుకుంటాయి. తమిళనాడులోని తిరుత్తణిని అడ్డాగా చేసుకుని ఎన్నెన్నో అరాచకాలకు పాల్పడుతుంటారు లింగం బ్రదర్స్ (మురళీశర్మ, హరీష్ పేరడి). వాళ్లే మల్లికపై హత్యాయత్నం చేయగా, రత్నం కాపాడతాడు. ఇంతకీ మల్లిక ఎవరు?ఆమెని లింగం బ్రదర్స్ చంపాలనుకోవడానికి కారణం ఏమిటి?మల్లికని కాపాడేందుకు రత్నం ఏం చేశాడు? అసలు రత్నం తల్లి రంగనాయకి పోలీస్‌స్టేషన్‌లో ఎందుకు ఆత్మహత్య చేసుకుందన్నదే కథ.హరి సినిమా అంటేనే ఫక్తు మాస్ కథ, వీరోచితమైన పోరాటాలు, పరుగులు పెట్టే సన్నివేశాలే గుర్తొస్తాయి. ఇక విశాల్‌తో ఆయన జట్టు కట్టారంటే ఆ కథ, కథనాలు ఎలా ఉంటాయో ప్రేక్షకులు ముందే ఓ అంచనాకొస్తారు. ఆ ఇద్దరి కలయికలో ఇదివరకు వచ్చిన సినిమాలు అలాంటివి. అదే టెంప్లేట్‌తో సాగే కథతోనే... మాస్, యాక్షన్, సెంటిమెంట్ అంశాల్ని ఇంకాస్త అప్‌గ్రేడ్ చేస్తూ ఈ సినిమాని మలిచారు దర్శకుడు హరి. 90వ దశకంతో కథని మొదలుపెడుతూ, ఆరంభ సన్నివేశాలతో పాత్రల్ని పరిచయం చేశారు. ఆ పని పూర్తయ్యాక అసలు సిసలు హరి మార్క్ సన్నివేశాలు షురూ అవుతాయి. (ఖీజీబిఠనిజీప పనీలతి। స।లతి।లి) ఛేజింగ్‌లు, యాక్షన్ ఘట్టాలతో సన్నివేశాలు పరుగులు పెడతాయి. మల్లిక పాత్ర పరిచయం, ఆమెపై హత్యాయత్నంతో కథలో మలుపులు చోటు చేసుకుంటాయి. లింగం బ్రదర్స్ అరాచకాలు, మెడికల్ కాలేజీ వ్యవహారమంతా సాదాసీదాగా పాత సినిమాల్నే గుర్తు చేసినా, విరామం తర్వాత కథలో చోటు చేసుకునే మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. అయితే అవేవీ వాస్తవానికి దగ్గరగా అనిపించవు. సినిమాలో ఓ చోట కథానాయకుడితో సముద్రఖని 'కలలో కూడా ఊహించలేనివి నీ జీవితంలో జరిగాయి' అంటాడు.

ఆ మాటకి తగ్గట్టుగానే ఈ కథ ఎక్కడా సహజంగా అనిపించదు. ఏ పాత్రతోనూ సగటు ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని పరిస్థితి. కథలో మలుపుల పేరిట బలవంతంగా సన్నివేశాలు రాసినట్టు అనిపిస్తుందే తప్ప, వాస్తవానికి దగ్గరగా ఉన్నట్టు అనిపించదు. కథ ముగుస్తుందనుకున్న ప్రతిసారీ మరో అంకం మొదలవుతుంది. ఇదంతా సాగదీత వ్యవహారమే. హీరో, హీరోయిన్ మధ్య బంధాన్ని ఆవిష్కరించిన తీరు కొత్తగానే ఉన్నా అవి ప్రేక్షకుడికి ఆమోదయోగ్యం అనిపించదు. ద్వితీయార్ధంలో హీరో తల్లి నేపథ్యంలో వచ్చే ఎపిసోడ్, ఓ బ్రాహ్మణ కుటుంబంతో ముడిపెట్టిన విధానం సెంటిమెంట్ పరంగా ఆకట్టుకుంటుంది. పతాక సన్నివేశాలు పర్వాలేదనిపిస్తాయి. కాలం చెల్లిన కథకి, బలవంతంగా కొన్ని మలుపుల్ని జోడించి తీసిన సినిమా ఇది. అసలు కథ కంటే యాక్షన్ హంగామానే ఎక్కువ.

# శివభక్తురాలిగా తమన్నా



సంపత్ నంది కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఓదెల 2 . మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది. అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుందని తెలియజేశారు. ఓదెల ప్రపంచం నుండి శివశక్తికి సంబంధించిన ఎక్జయిటింగ్ న్యూస్ రాబోతుందని ప్రకటించారని తెలిసిందే. తాజాగా తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ..మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఓదెల 2 సెకండ్ షెడ్యూల్ షూట్ మొదలైంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.

# ఫహద్ ఫాసిల్ క్రేజ్‌కు మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్




కొంతకాలంగా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో మాలీవుడ్ సినిమాలు టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాయని తెలిసిందే. తాజాగా పాపులర్ మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ నటించిన తాజా చిత్రం ఆవేశం మరోసారి వార్తల్లో నిలిచింది. యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రోమాంచం ఫేం జీతూ మాధవన్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీ విడుదలైన తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతూ.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు గ్రాస్ సాధించిన మాలీవుడ్ మూవీగా నిలిచింది. మరోవైపు కేరళ బాక్సాఫీస్ వద్ద రూ.50 కోట్ల గ్రాస్ సాధించి అరుదైన మైల్‌స్టోన్‌కు చేరుకుని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. పులిమురుగన్, బాహుబలి 2, లూసిఫర్, కేజీఎఫ్ 2, జైలర్, ఆర్‌డీఎక్స్, లియో, ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, ది గోట్‌లైఫ్ సినిమాల తర్వాత ఈ మైల్‌స్టోన్ చేరుకున్న 12వ సినిమాగా ఆవేశం రికార్డుల్లోకెక్కింది. మొత్తానికి ఫహద్ ఫాసిల్ క్రేజ్‌కు మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్ అవుతుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి.2024 మొదటి త్రైమాసికంలో మాలీవుడ్ నుంచి ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, సినిమాలు 100 కోట్ల క్లబ్‌లో ఎంట్రీ ఇచ్చాయని తెలిసిందే. తాజాగా ఆవేశం కూడా ఈ జాబితాలో చేరిపోయింది. ఈ చిత్రాన్ని నజ్రియా నజీమ్ నిర్మించడం విశేషం. ఫహద్ ఫాసిల్ ప్రస్తుతం తెలుగు పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్‌లో నటిస్తున్నాడు. పుష్ప ది రైజ్‌లో ఒకటి తగ్గింది.. అంటూ తనదైన మ్యానరిజంతో అలరించాడు ఫహద్ ఫాసిల్. మరోవైపు తమిళంలో మారీసన్, వెట్టయియాన్ చిత్రాల్లో నటిస్తుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి.

# పెళ్లినాటి గౌనుకు కొత్త అందాలు

## సమంత క్రేజీ నిర్ణయం



స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సామ్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. కాగా, గత కొన్ని రోజులుగా మయోసైటిస్ కారణంగా సామ్ సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. కానీ, సోషల్ మీడియా వేదికగా మాత్రం తరచూ అభిమానులతో టచ్‌లోనే ఉంటూ వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటోంది. తన పెళ్లినాటి గౌనును రీమోడలింగ్ చేయించి ఓ అవార్డు కార్యక్రమంలో ధరించింది. ప్రస్తుతం సామ్ నిర్ణయం చర్చనీయాంశమవుతోంది. సమంత 2017లో నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయారు. ఇక అప్పుడు వీరి వివాహం హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో జరిగింది. క్రైస్తవ పద్ధతిలో జరిగిన వివాహానికి ప్రత్యేకంగా వైట్ గౌన్‌ను సామ్ డిజైన్ చేయించుకుంది. ఆ గౌనును ఇప్పుడు బ్లాక్ కాక్‌టైల్ స్ట్రాప్‌లెస్ గౌనుగా మార్చేసింది. ముంబై వేదికగా జరిగిన 'ఎల్లే సస్టైనబిలిటీ అవార్డుల' కార్యక్రమంలో ఆ బ్లాక్ గౌనును ధరించి స్టేజ్‌పై మెరిసింది.ఇందుకు సంబంధించిన ఫొటోలను సామ్ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. తనకెంతో ఇష్టమైన గౌనును రీమోడలింగ్ చేయించి ఈ కార్యక్రమం కోసం ఉపయోగించినట్లు తెలిపింది. తన అలవాట్లను మార్చుకోవడం, జీవనశైలిని మరింత స్థిరంగా చేసుకోవడంలో పాత దుస్తులను రీమోడలింగ్ చేయించడం కూడా ఒకటని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన 'కాదల్.. ది కోర్' ను ఉద్దేశించి నటి విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రం తనకెంతో నచ్చిందన్నారు. 'ఈ మధ్యకాలంలో నేను ఎక్కువగా మలయాళీ చిత్రాలు చూస్తున్నా. మోహన్‌లాల్ సినిమాలంటే నాకెంతో ఇష్టం. ఆయన చిత్రాల్లో కామెడీ టైమింగ్ బాగుంటుంది. ఇటీవల నేను మమ్ముట్టి యాక్ట్ చేసిన 'కాదల్ ది కోర్' చూశా. ఆయన అద్భుతంగా నటించారు. సినిమా చూసిన తర్వాత దుల్కర్ సల్మాన్‌కు మెసేజ్ పంపించా. ఆ సినిమా నాకెంతో నచ్చిందని చెప్పా. నా సందేశాన్ని మమ్ముట్టికి చేరవేయమన్నా. బాలీవుడ్‌లో ఎంతోమంది స్టార్ హీరోలు ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తూ ఇలాంటి చిత్రంలో యాక్ట్ చేయడానికి ఎవరూ ఆసక్తి చూపించరు' అని అన్నారు. అనంతరం ఆమె 'డర్టీ పిక్చర్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'స్మోకింగ్ ఎలా చేయాలో నాకు తెలుసు. కానీ ఎప్పుడూ దాని జోలికి వెళ్లలేదు. 'డర్టీ పిక్చర్' తర్వాత స్మోకింగ్ అలవాటుగా మారింది. కొన్ని రోజులపాటు దానిని కొనసాగించా. దానివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని అర్థమైంది. దాంతో దానిని దూరం పెట్టా' అని చెప్పారు.

# రావు రమేశ్ ప్రధాన పాత్రలో మరో సినిమా



తమిళ, మలయాళ, హిందీ క్యారెక్టర్ నటులు తెలుగు పరిశ్రమను ఏలుతున్న ఈ సమయంలో తెలుగు నటులు తమ ప్రాతినిధ్యాన్ని నిలబెట్టుకోవాలంటే ఎంతో కష్టపడాలి, వైవిధ్యం చూపించాలి. అలా నిలబెట్టుకున్న నటుల్లో రావు రమేష్ ని ప్రథమంగా చెప్పుకోవచ్చు. ఎంతమంది ఎన్నివిధాలుగా పోటీగా వున్నా, రావు రమేష్ తనదైన శైలిలో, తనదైన మాటలు, హావభావాలతో తెలుగు ప్రేక్షకులని రంజింపచేస్తూ, తనకుంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అటువంటి రావు రమేష్ చిన్న పాత్రల దగ్గర నుండి, ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ నటుడిగా తెలుగు ప్రేక్షకులకి ఎంతో వినోదం పంచారు, ప్రేక్షకులకి ఎంతో దగ్గరయ్యారు. అయితే ఇప్పుడు దర్శక నిర్మాతలు రావు రమేష్ ని దృష్టిలో పెట్టుకొని కథలు రాసుకుంటూ అతన్ని ప్రధాన పాత్రలో చూపించి ప్రేక్షకులకి నూటికి నూరు శాతం వినోదాన్ని అందించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో మొదటి ప్రయత్నంగా 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' సినిమా పూర్తయింది, విడుదలకి సిద్ధంగా వుంది. ఇందులో రావు రమేష్ ప్రధాన పాత్ర పోషిస్తే, లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ఆ సినిమా తరువాత దర్శకుడు మారుతి టీమ్ ప్రోడక్ట్ మరియు వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకొక సినిమా ఈరోజు ప్రారంభం అయింది. అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ ఇందులో జంటగా నటిస్తుండగా, బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకుడు, ఎ విజయ్ పాల్ రెడ్డి నిర్మాత. ఈ సినిమా పేరు 'బ్యూటీ' అని పెట్టారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ఈరోజు జరిగాయి. దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com